# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 336 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | గురువారం 8 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-







# బంగ్లాలో మోదీ జోక్యం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : బెంగాల్ బీజేపీ ఎంపి సంచలన సూచన అల్లర్లతో అట్టుడికి.. ప్రధాని రాజీనామాతో ప్రభుత్వం పడిపోయి.. ఆపధర్మ సర్కారు ఏర్పడిన బంగ్లాదేశ్ లో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేందుకు చాలా రోజులు పట్టేలానే ఉంది అల్లర్లతో అట్టుడికి.. ప్రధాని రాజీనామాతో ప్రభుత్వం పడిపోయి.. ఆపధర్మ సర్కారు ఏర్పడిన బంగ్లాదేశ్ లో పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేందుకు చాలా రోజులు పట్టేలానే ఉంది. అయితే, అక్కడ మైనారిటీలైన హిందువులు, బౌద్ధులు, క్రిస్టియన్లపై దాడులు జరుగుతున్నట్లుగా కథనాలు వస్తున్నాయి. వీటిలో ఎంత నిజం ఉందో తెలియాల్సి ఉంది. అయితే, ఈలోగా బీజేపీకి చెందిన పశ్చిమ బెంగాల్ ఎంపీ ఒకరు **మిగతా 2లో..**

# మందుబాబులకు పండగ



## బార్ అండ్ రెస్టారెంట్ల కొత్త టైమింగ్స్ ఇవే

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సారథ్యంలో కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. బడ్జెట్ రెవెన్యూ లోటును భర్తీ చేయడానికి మద్యంపై ఆధారపడింది. మద్యంబాబులకు తీపికబురు ఇచ్చింది. బెంగళూరులో మద్యం అమ్మకాల సమయాన్ని పొడిగించింది. అర్ధరాత్రి ఒంటిగంట వరకు మద్యం అందుబాటులో ఉండేలా ఉత్తర్వులు జారీ చేసింది. రెవెన్యూ లోటును భర్తీ చేసుకోవడానికి **మిగతా 2లో..**

## బీసీలకు చట్టసభల్లో 33 శాతం

# రిజర్వేషన్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

వెనుకబడిన కులాల వారికి చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయనున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ తీర్మానం పార్లమెంట్‌లో చట్టంలా మారే వరకు పోరాటం చేస్తామని ఆయన చెప్పారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు న్యాయం చేస్తాం. తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షుడు, అసెంబ్లీ స్పీకర్ పదవులను బీసీలకే ఇచ్చాం. మంత్రివర్గంలోనూ బీసీలకే అగ్రస్థానం కల్పించాం. తెలుగుదేశం పార్టీకి బీసీలు మొదటి నుంచీ అండగా వున్నారు. స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు తేవడానికి తెలుగుదేశం **మిగతా 2లో..**



## మరో ఎన్నికల హామీకి

# కేబినెట్ ఆమోదం !

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతతన ఏపీ కేబినెట్ సమావేశం సచివాలయంలో జరిగింది. ఈ సందర్భంగా నేటి కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానంగా లిక్కర్ పాలసీపై కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... కొత్త పాలసీ ప్రకటనకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే సమయంలో భూముల సరే, మావోయిస్టులు మొదలైన విషయాలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకొంది.

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా భూముల సరే రాళ్లపై జగన్ ఫోటోల అంశంపైనా చర్చించడంతోపాటు కొత్త లిక్కర్ పాలసీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే క్రమంలో... మావోయిస్టులపై నిషేధాన్ని పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయించింది. ఈ క్రమంలో గత ప్రభుత్వ పాలనలో దోపిడీ కోసమే అన్నట్లుగా నాటి ఎక్సైజ్ పాలసీని రూపొందించినట్లు కేబినెట్ అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలోనే నాటి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రస్తుతం ఉన్న **మిగతా 2లో..**

## మధ్యాహ్న భోజన పథకానికి

# డొక్కా సీతమ్మ పేరు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

జనసేన అధినేత టీడీపీ కూటమిలో సహ భాగస్వామి ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చాక తొలిసారి తన సొంత నియోజక వర్గం పిఠాపురంలో ఇటీవల పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లలో కొన్నింటికి అయినా అన్న దాత డొక్కా సీతమ్మ పేరు పెట్టాలని కోరారు. అయితే గతంలో అన్నా క్యాంటీన్లు అని ఎన్టీఆర్ పేరుతోనే టీడీపీ వాటిని నడిపింది. ఇప్పుడు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు అందులో కొన్నిటిని డొక్కా సీతమ్మ పేరు పెడతారా అసలు ఈ పేర్ల తకరారు రెండు పార్టీల మధ్య ఏమైనా గ్యాప్ క్రియేట్ చేస్తుందా అని అంతా అనుకున్నారు. అయితే ఈ మధ్యలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తన పరిధిలోని పథకాలలో ఒకటి అయిన మధ్యాహ్న భోజన పథకానికి **మిగతా 2లో..**






## పేర్ని.. రెడ్ బుక్ కెలుకుడు అవసరమా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఒకటికి రెండుసార్లు కాదు.. ఐదారుసార్లకు పైనే ఏపీ మంత్రి నారా లోకేశ్ క్లారిటీగా చెబుతున్న మాట.. రెడ్ బుక్ ను ఇంకా తెరవలేదని. ఇప్పుడే ఇలా ఉన్నారు.. తెరవని రెడ్ బుక్ ను తెరిస్తే ఇంకేం అవుతారంటూ ఎద్దేవా చేయటం తెలిసిందే. ఏపీలో లోకేశ్ రెడ్ బుక్ **మిగతా 2లో..**

## భారత్ లోనే కొన్నాళ్లు హసీనా !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

కేవలం గంటలోపలే మాజీ ప్రధానిగా మారిపోయి సొంతగడ్డ బంగ్లాదేశ్ ను వీడిన షేక్ హసీనా ఎక్కడికి వెళ్తారు..? అన్ని వర్గాల వారిని తన దగ్గర ఉండనిచ్చే బ్రిటన్ లోనా? లేక ఆపద్ధర్మంగా **మిగతా 2లో..**

## భారతీయ టెకీలకు శుభవార్త!




**వాషింగ్టన్** : హెచ్1బీ వీసా కింద అమెరికాలో ఉన్న టెకీల భార్యలు/భర్తలు పని చేసుకోవడానికి ఆ దేశం అనుమతి నిచ్చింది. ఈ మేరకు అప్పీల్ కోర్టు తన తీర్పును వెలువరించింది. డిస్ట్రిక్ట్ ఆఫ్ కొలం బియా పరిధిలో హెచ్1బీ వీసాకు సంబం ధించి ముగ్గురు న్యాయమూర్తుల **మిగతా 2లో..**

## విశాఖ ఎమ్మెల్సీ పోరు : జగన్ ఫోకస్

# కూటమి సీరియస్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

విశాఖ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోరు ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ నెల 30న పోలింగ్ జరిగే ఈ ఎమ్మెల్సీ సీటుని కైవశం చేసుకోవడం అధికార టీడీపీ కూటమి, విపక్ష వైసీపీకి సవాల్ గా మారింది. రెండు నెలల క్రితం తమకు లభించిన అసాధారణమైన మెజారిటీని ఈసారి కూడా కొనసాగించాలన్నది టీడీపీ కూటమి పట్టుదల. వైసీపీ అయితే విశాఖలో పూర్తిగా పోగొట్టుకుంది. రాజకీయంగా పాతాళానికి చేరింది. దాంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గెలిచి తన సత్తా చాటాలని చూస్తోంది. దాంతో పాటు వైసీపీకి ఈ సీటు ప్రతిష్టాత్మకంగా ఉంది. మొత్తం ఎమ్మెల్సీ ఓట్లు 838 ఉంటే అందులో 615 దాకా వైసీపీకే ఓట్లు ఉన్నాయి. 223 దాకా ఓట్లు ఉన్న టీడీపీ పోటీ పడి గెలుచుకుంటే ఇక పరువు ఏమి కావాలి అన్నది వైసీపీకి పట్టుకుంది. మరో వైపు చూస్తే వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను నిలబెట్టింది. ఆయనకు ధీటుగా టీడీపీ కూటమి కూడా తన అభ్యర్థిని డిసైడ్ చేసినట్లుగా తెలుస్తోంది. అనధికార వార్తల ప్రకారం చూస్తే అనకాపల్లి మాజీ ఎమ్మెల్సీ **మిగతా 2లో..**

## బీఆర్ఎస్ విలీనంపై కేటీఆర్ ఘాటైన ట్వీట్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** : అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి.. లోక్ సభ ఎన్నికల్లో తొలిసారిగా ఖాతా కూడా తెరవలేకపోయిన భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ప్రస్తుతం దేశంలో అత్యంత సంక్షోభం ఎదుర్కొంటున్న పార్టీ అని చెప్పదు. అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కూడా అయిన కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో నాలుగు నెలలుగా తిహాడ్ జైలులో ఉన్నారు. దీంతోపాటు పదేళ్ల కేసీఆర్ పాలనపై తెలంగాణ ప్రభుత్వం తవ్వకాలు చేపడుతోంది. మేడిగడ్డ కుంగడం సహా విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై విచారణ జరుపుతోంది. మరోవైపు పార్టీకి **మిగతా 2లో..**

## జగన్ అక్రమాస్తుల కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అటు సుప్రీంకోర్టులోనూ, ఇటు హైకోర్టులోనూ జగన్ కు సంబంధించిన వరుస కేసుల సందడి నెలకొన్న సంగతి తెలిసిందే! అసెంబ్లీలో తనకు ప్రతిపక్ష హోదా కావాలని, తనకు భద్రత తగ్గించారని జగన్ హైకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వాటిపై విచారణ జరుగుతోంది! మరోపక్క సుప్రీంలో జగన్ అక్రమాస్తుల కేసులపై ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్ విచారణకు వచ్చింది. అవును... జగన్ అక్రమాస్తుల కేసులపై ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్ పై **మిగతా 2లో..**



## ఏపీ హోంమంత్రి అనితను కలిసిన

# వివేకా కుమార్తె!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీ రాజకీయాల్లో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యోదంతం ఎంతటి చర్చనీయాంశమైన, సంచలనమైన విషయం అనేది తెలిసిందే. ప్రధానంగా గత ఎన్నికల సమయంలో ఈ విషయంపై ప్రధానంగా కడప జిల్లాలో రాజీయ విమర్శలు పీక్స్ కి చేరాయి. వాటి ప్రభావం రాష్ట్రమంతా చూపించిన పరిస్థితి. ఆ సమయంలో వివేకా కుమార్తె సునీత, ఏపీ పీసీసీ చీఫ్ షర్మిళ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధానంగా వైఎస్ అవినాష్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని షర్మిళ, సునీత ద్వయం **మిగతా 2లో..**

(మొదటి పేజీ తరువాయి)

## బంగ్లాలో మోదీ జోక్యం

సంచలన సూచన చేశారు. భారత్ నుంచి పాకిస్థాన్ విడిపోయిన 1947లో బంగ్లాదేశ్ ను తూర్పు పాకిస్థాన్ గా వ్యవహరించేవారు. అయితే, అన్ని విధాల పాకిస్థాన్ అణచివేతల కారణంగా, 1960లకు వచ్చేసరికి బంగ్లాదేశ్ లో ప్రత్యేక దేశంగా కావాలన్న డిమాండ్లు బాగా పెరిగాయి. అదే స్వాతంత్ర్య ఉద్యమంగా మారింది. దీంతో మాజీ ప్రధాని షేక్ హసీనా తండ్రి ముజిబుర్ రెహ్మాన్ ముందుండి పోరాటం నడిపించారు. దీంతో పాకిస్థాన్ ఆయనను జైలులో పెట్టింది. స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం చేసింది. నిర్బంధం అధికం కావడంతో బంగ్లా నుంచి లక్షల మంది ప్రజలు భారత్ లోకి వచ్చేందుకు ప్రయత్నించారు. మరీ ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ లోకి చొచ్చుకొచ్చారు. ఇది భారత సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉండడంతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తీవ్రంగా స్పందించారు. బంగ్లా-పాక్ ఘర్షణల్లో జోక్యం చేసుకున్నారు. బంగ్లా స్వాతంత్ర్య సమరయోధులకు సైనిక సాయం అందించారు. ఆ తర్వాత బంగ్లా స్వాతంత్ర్య కాంక్ష నెరవేరింది. ఈ సమయంలోనే కాక బంగ్లాదేశ్ నుంచి పశ్చిమ బెంగాల్లోకి వలసలు సాధారణంగా మారిపోయాయి. సరిహద్దుల్లోని కొన్ని జిల్లాల్లో ఓ వర్గం జనాభా విపరీతంగా పెరిగిపోయింది. ఇప్పుడు మోదీ అదే చేయాలట.. బంగ్లా సంక్షోభంలో భారత ప్రధాని మోదీ జోక్యం చేసుకోవాలని సంచలన సూచన చేశారు పశ్చిమ బెంగాల్ బీజేపీ ఎంపీ జగన్నాథ్. బంగ్లాదేశ్ సరిహద్దు రాష్ట్రం, పైగా బీజేపీ ఎంపీనే ప్రతిపాదన చేయడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. బంగ్లాదేశ్ లో హసీనా సర్కారు భారత్ కు పూర్తి అనుకూలంగా వ్యవహరించింది. కానీ, ఇప్పుడు భారత వ్యతిరేక శక్తుల చేతుల్లోకి పాలన వెళ్తోంది. ఈ నేపథ్యంలోనే ఎంపీ జగన్నాథ్ సూచన చేయడం గమనార్హం. అంతేగాక మోదీ మాత్రమే బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించగలరని పేర్కొన్నారు. మోదీ దౌత్య లేదా సైనిక చర్యలు తీసుకోవాలని సూచించారు. విభజనవాదంలో వివాదాస్పద సూచన డార్జిలింగ్ లాంటి ప్రాంతాలతో కలిపి బెంగాల్ ను ఇప్పటికే విభజించాలని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కోరుతున్నారు. బంగ్లా సరిహద్దు రాష్ట్రం కావడంతో దీనికి ప్రాధాన్యం ఉంది. సీఎం మమతా బెనర్జీ వంటి వారు దీనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి ఇప్పుడు ఎలా స్పందిస్తారో చూడాలి.

## మందుబాబులకు పండగ

గతంలో రాష్ట్రవ్యాప్తంగా బీర్ల అమ్మకాలపై వసూలు చేస్తోన్న ఎక్సైజ్ ట్యాక్స్‌ను కర్ణాటక ప్రభుత్వం అదనంగా 10 శాతం పెంచిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను అప్పట్లో బడ్జెట్‌లో సైతం చేర్చింది సిద్ధరామయ్య సర్కార్. దీనివల్ల సంవత్సరానికి ఖజానాకు అదనంగా 1,200 కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతోంది. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం భారీగా ఉంటోంది కర్ణాటకలో. ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి ముగిసిన 2022-2023 ఆర్థిక సంవత్సరంలో బీర్ల అమ్మకాల ద్వారా మాత్రమే 800 కోట్ల రూపాయల ఆదాయాన్ని చవి చూసింది. ఆ ఆర్థిక సంవత్సరం మొత్తానికీ 390.66 లక్షల కార్టన్ బాక్సుల మేర బీర్లు అమ్ముడయ్యాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంఖ్య రెట్టింపు. ఆ సంవత్సరంలో 268.83 లక్షల కార్టన్ బాక్సుల మేర బీర్లు అమ్మకాలు నమోదయ్యాయి. ఇప్పుడు తాజాగా బీర్ల అమ్మకాలపై ఎక్సైజ్ ట్యాక్స్‌ను 10 శాతం పెంచడం వల్ల వార్షిక ఆదాయం 1,200 కోట్ల రూపాయలకు చేరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఆదాయాన్ని మరింత పెంచుకునేలా చర్యలు తీసుకుంది. మద్యం అమ్మకాల సమయాన్ని సవరించింది. బెంగళూరులో ఇకపై అర్ధరాత్రి ఒంటిగంట వరకు బార్ అండ్ రెస్టారెంట్లు తెరిచే ఉంటాయి. పబ్బులు, క్లబ్బులు, స్టార్ హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లల్లో అర్ధరాత్రి ఒంటిగంట వరకు మద్యం సర్వ్ చేయడానికి అనుమతులు ఇచ్చింది. సీఎల్ 4 (లైసెన్స్ టు క్లబ్స్), సీఎల్- 6 (ఏ) స్టార్ హోటల్, సీఎల్- 7 హోటళ్లు, బోర్డింగ్ హౌస్‌లు, సీఎల్ 7డీ- ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన హోటళ్లు, బోర్డింగ్ హౌస్‌లు, సీఎల్- 9 రిఫ్రెష్‌మెంట్ రూమ్ (బార్లు)లకు ఉదయం 9 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటిగంట వరకు మద్యం సర్వ్ చేసే వీలును కల్పించింది.

## డొక్కా సీతమ్మ పేరు

డొక్కా సీతమ్మ పేరు పెట్టారు. దాని మీద పవన్ హర్షం వ్యక్తం చేశారు. ఇక ఈ నెల 15 నుంచి అన్నా క్యాంటీన్లు వంద దాకా ఏపీలో ఒకేసారి ప్రారంభం కాబోతున్నాయి. మరి వాటిలో డొక్కా సీతమ్మ పేరు ఎక్కడైన పెడుతున్నారా అన్న చర్చకు తెర లేచింది. అయితే ఈ చర్చకు కారణమైన పవనే ఇపుడు చాలా అర్ధవంతంగా దానిని ముగించారు. మధ్యాహ్న భోజన పధకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టారు కాబట్టి అన్నా క్యాంటీన్లకు అన్న నందమూరి తాకర రామారావు పేరు పెట్టడమే సబబు అని ఆయన అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం పధకాన్ని తెచ్చిన అన్న గారి పేరుతో పేదలకు పట్టెడు అన్నం పెట్టడం మంచి ఆలోచన అన్నారు. డొక్కా సీతమ్మ పేరుని చదువుకునే విద్యార్థులు ఉండే పాఠశాలలో మధ్యాహ్న భోజన పధకానికి పెట్టడం మరింత సబబు అన్నారు. వారే రేపటి భావి భారత పౌరులు అని పవన్ అన్నారు. వారు డొక్కా సీతమ్మ లాంటి ప్రముఖుల గురించి వారి దాన వితరణ గురించి తెలుసుకుని స్ఫూర్తి పొందే అవకాశం ఉంటుందని అన్నారు. తాను చదువుకునే రోజులలో పాఠాంశ్యాలలో డొక్కా సీతమ్మ గురించి చదివి ఆమె గురించి తెలుసుకున్నాను అని అలా స్ఫూర్తి పొందాను అని పవన్ చెప్పారు. దీంతో పవన్ కళ్యాణ్ అన్నా క్యాంటీన్లకు అన్న గారి పేరుకు ఓకే చెబుతూ ఈ చర్చకు ఫుల్ స్టాప్ పెట్టించారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే గతంలో టీడీపీ నుంచి వేరు పడి సొంతంగా 2019 ఎన్నికల్లో జనసేన పోటీ చేసినపుడు పవన్ కళ్యాణ్ అన్నీ రాజకీయ నేతల పేర్లేనా దేశం కోసం జాతి కోసం పనిచేసే వారి పేర్లు పెట్టరా అని విమర్శించారు. ఇక ఉప ముఖ్యమంత్రిగా కూడా ఆయన ఇదే విధంగా సూచనలు చేశారు. ఇపుడు మధ్యాహ్న భోజన పధకంతో పాటు ఇతర పధకాలకు ప్రముఖుల పేర్లు పెట్టడంతో ఆయన సంతృప్తి చెందారు అని అంటున్నారు. అయితే పవన్ సంతృప్తి చెందినా చాలా మంది కోరేది ఏంటి అంటే ఇంకా అనేక మంది ప్రముఖుల పేర్లు వివిధ పధకాలకు పెట్టాలని. అలాగే ఆంధ్రుల కోసం పాటుపడిన గొప్ప నేతలు ఎంతో మంది ఉన్నారు. వారి పేర్లతో పధకాలను ప్రారంభిస్తే జనాలకు కూడా ఆ స్ఫూర్తి ఉంటుదని అంటున్నారు. ఏది ఏమైనా పవన్ సూచనను టీడీపీ అన్నా క్యాంటీన్లకు కాకుండా వేరే రూపంలో తీర్చింది. దానికి పవన్ కూడా ఓకే అన్నారు. సో కూటమి ఒకే మాట మీద వెళ్తోంది అనడానికి ఇంతకంటే వేరే నిదర్శనం ఏమి కావాలని అంటున్న వారూ ఉన్నారు.

## రిజర్వేషన్!

పార్టీ కట్టుబడి వుంది" అన్నారు. చేనేత కార్మికుల గురించి మాట్లాడుతూ, "చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకురానున్నాం. చేనేతకారుల్లో నైపుణ్యం పెంచి, ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. ఆరోగ్య బీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించడానికి ప్రయత్నిస్తాం. ఒకవేళ కేంద్రం జీఎస్టీ తొలగించడం సాధ్యం కాకపోతే, రీఎంబర్స్.మెంట్ చేస్తాం. చేనేత కార్మికులకు 67 కోట్లు ఇస్తాం. నేత పని సామూహికంగా చేసే విధానాన్ని ప్రారంభిస్తాం. చేనేత మగ్గాల కోసం 50 వేల రూపాయలు సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత బట్టలు ధరించాలి. చేనేత పరిశ్రమను కాపాడ్డం మన బాధ్యత. నెలకు ఒక్క రోజైనా చేనేత బట్టలు ధరించాలి. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ని ప్రోత్సహిస్తాం. చేనేత మరమగ్గాల కార్మికులకు సౌర విద్యుత్ ప్యానెళ్ళ ద్వారా ఉచిత విద్యుత్ అందజేస్తాం. చేనేత కుటుంబాలకు 2 వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తాం. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేనేతలో సహజరంగుల వాడకాన్ని ప్రోత్సహిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

## కేబినెట్ ఆమోదం !

ఎక్సైజ్ పాలసీని తప్పించి, కొత్త ఎక్సైజ్ పాలసీ రుపొందించేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే సమయంలో ఎక్సైజ్ ప్రొక్యూర్మెంట్ పాలసీలోనూ మార్పులు తేవాలని కేబినెట్ సూచించింది. ఇదే క్రమంలో.. మావోయిస్టులపై నిషేధం పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో సర్వే రాళ్లపై జగన్ బొమ్మ విషయంపైనా మంత్రివర్గంలో చర్చ జరిగింది. దీంతో... సర్వేరాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు తాజాగా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా స్పందించిన పలువురు మంత్రులు... బొమ్మల పిచ్చితో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రూ.700 కోట్లు తగలేశారని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా జగన్ బొమ్మను సర్వే రాళ్లపై తొలగించడానికి కేబినేట్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఇదే సమయంలో రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకీ కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇదే సమయంలో... మత్స్యకారులకు ఊరట నిచ్చేలా ఏపీ కేబినెట్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా మత్స్యకారులకు ఇబ్బందికరంగా ఉన్నదని చెప్పే 217 జీవోను రద్దు చేయాలని నిర్ణయించింది.

ఏమిటీ 217 జీవో?:

గత ప్రభుత్వ హయాంలో వివాదాస్పదమైన 217 జీవో ద్వారా చెరువు చెరువుల్లో చేపలు పట్టడానికి టెండర్లు పిలిచేవారు. దీంతో... టెండర్లు దక్కించుకున్నవారికి మాత్రమే చేపలు పట్టుకునే హక్కు లభించేది! దీంతో.. ఈ జీవోపై గతంలో విపక్షాలుగా ఉన్న జనసేన, టీడీపీ పోరాటాలు చేశాయి. ఈ జీవో మత్స్యకారుల ఉనికికి, ఉపాధికి విఘాతం కలిగిస్తుందని ఆందోళన చేశారు. అయితే... 100 ఎకరాలకంటే ఎక్కువ ఉన్న చెరువులకే ఈ జీవో వర్తిస్తుందని అప్పటి వైసీపీ సర్కార్ స్పష్టం చేసినా.. 100 ఎకరాలకంటే తక్కువ విస్తీర్ణంలో ఉన్న చెరువులకు ఈ జీవో వర్తించదని స్పష్టం చేసినా.. మత్స్యకార కుటుంబాల్లో దీనిపై అభద్రతాభావం ఉండేది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ జీవో రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపింది!

**ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్నా పోటీకి ఓకే!:**

ఇదే సమయంలో స్థానిక సంస్థలు, సహకార సంఘాల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించేందుకు తాజాగా కేబినెట్ ఆమోదం తెలిపింది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో... స్థానిక సంస్థలు, సహకార సంఘాల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలుకంటే ఎక్కువ ఉండకూడదన్న నిబంధనను తప్పిస్తూ బిల్లు పెట్టాలని నిర్ణయించింది.

## పేర్ని.. రెడ్ బుక్ కెలుకుడు అవసరమా ?

పాలన నడుస్తోందన్న వైసీపీ ప్రచారంపై ఈ మధ్యనే ఫుల్ క్లారిటీ ఇచ్చేశారు లోకేశ్. తాను ఇంత వరకు రెడ్ బుక్ తెరిచిందే లేదన్నారు. తాజాగా మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ.. రెడ్ బుక్ మీద పలు కామెంట్లు చేశారు. ఏపీలో గడిచిన రెండు నెలలుగా అంబేద్కర్ రాజ్యాంగం బదులు నారా లోకేశ్ ప్రకటించిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతుందన్నారు. శాంతిభద్రతల్ని కాపాడే అంశంలో పోలీసులను కొత్త పోకడలతో నడిపించే పరిస్థితి కనిపిస్తుందన్న ఆయన.. గతంలో ఎప్పుడూ లేని పోకడలు గడిచిన రెండునెలలుగా రాష్ట్రంలో చూస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఉత్తరప్రదేశ్.. బిహార్ లలో ప్రభుత్వ ప్రేరేపిత హింసను చూశామని.. ఇప్పుడా పరిస్థితి ఏపీలో నెలకొందన్నారు. పోలీసుల సమక్షంలోనే ఇదంతా జరుగుతుందన్న ఆయన.. చివరకు పోలీసులపైనా దాడులు జరుగుతున్నాయన్నారు. ఇంత జరుగుతున్నా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నోరు విప్పటం లేదని మండిపడ్డారు. నంద్యాల జిల్లాలో చోటు చేసుకున్న దారుణ హత్యను తీవ్రంగా తప్పు పట్టిన పేర్ని నాని.. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని ఒక రిటైర్డు డీజీపీ.. రిటైర్డు ఐజీలు ఇద్దరు కలిసి అమలు చేస్తున్నారన్నారు. తాజాగా నిర్వహించిన జిల్లా కలెక్టర్లు.. ఎస్పీల భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీల గురించి ప్రస్తావించలేదని.. రాజకీయ పార్టీ తరహాలో ప్రభుత్వాన్నినడుపుతామన్నట్లువ్యవహరించారన్నారు. జగన్ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా.. అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేయాలని చెప్పే వారన్న పేర్నినాని మాటలు చూస్తే.. పదే పదే రెడ్ బుక్ ప్రస్తావన కూటమి ప్రభుత్వానికి చిరాకు పుట్టేలా చేస్తున్నారన్న మాట వినిపిస్తోంది. ఓవైపు తాము రెడ్ బుక్ ఓపెన్ చేయలేదని క్లారిటీ ఇచ్చిన తర్వాత.. ఇలా కెలకాల్సిన అవసరం ఉందా? అని ప్రశ్నిస్తున్నారు. మొన్నటివరకు నలభై రోజుల్లో 36హత్యలు జరిగినట్లుగా మాట్లాడారని.. ఆ వివరాలు ఇవ్వాలని కోరిన తర్వాత నుంచి ఆ మాట మాట్లాడటం మానేశారని.. ఇలాంటి తప్పుడు ప్రచారాలు ఎప్పటికి మానతారంటూ పేర్నిని ప్రశ్నిస్తున్నారు. మరి.. వీటికి పేర్ని ఎప్పుడు బదులిస్తారో చూడాలి.

## భారత్ లోనే కొన్నాళ్లు హసీనా !

వచ్చిన భారత్ లోనా..? ఇప్పటికే దాదాపు రెండు రోజులు అవుతోంది హసీనా ఢిల్లీకి వచ్చి.. ఆమె షాక్ లో ఉన్నారని, కోలుకున్నాక మాట్లాడతామని, భవిష్యత్ ప్రణాళికలు ఏమిటో తెలుసుకుంటామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. వాస్తవానికి లండన్ వెళ్లేందుకు తొలుత హసీనా ప్రయత్నించారు. కానీ, అక్కడినుంచి అనుమతి రాకపోవడంతో భారత్ ను శరణు కోరారు. మరిప్పుడు బ్రిటన్ ఏమంటోంది? ఒకప్పుడు వివాదాస్పదంగా పదవులు దిగిపోయిన అందరు నేతలకు ఆశ్రయం ఇచ్చిన బ్రిటన్.. హసీనాను మాత్రం చేర్చుకునే పరిస్థితుల్లో లేనట్లు తెలుస్తోంది. ఇటీవల ఎన్నికలు పూర్తయి కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఆ దేశంలో తాజాగా వర్ణం ప్రకారంగా దాడులు జరుగుతున్నాయి. ఇవేకాక మరే కారణాలతోనో హసీనాను బ్రిటన్ రానీయడం లేదు. దీంతో ఆమె ఇతర అవకాశాలను పరిశీలిస్తున్నారు. అప్పటివరకు భారత్ ఆమెకు ఇల్లు కానుంది. గమనార్హం ఏమంటే.. షేక్ రెహానాతో కలిసి హసీనా ఢిల్లీ చేరుకున్నారు. 1975లో తల్లిదండ్రులు, ముగ్గురు సోదరులను కోల్పోయిన వీరిద్దరూ ఆరేళ్లు భారత్ లోనే ఉన్నారు. ఇక బ్రిటన్ దోబూచులాడుతోంది. తమ దగ్గరకు వచ్చినా.. బంగ్లాలో హింసాకాండకు బాధ్యురాలిగా హసీనాపై విచారణ జరిగితే ఆమెను అప్పగించేస్తామని తేల్చిచెబుతోంది. హింసపై ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో దర్యాప్తు జరపాలని కోరుతోంది. కాగా, రెహానాకు బ్రిటన్ పౌరసత్వముంది. ఈమె కూతురు తులిప్ సిద్దిఖ్ బ్రిటన్‌లో ఎంపీ కావడం గమనార్హం. గల్ఫ్ దేశాలైన యూఏఈ, ఖతర్, సౌదీ అరేబియాతో పాటు బెలారస్ వెళ్లేందుకు ఉన్న అవకాశాలను హసీనా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆమె కుటుంబ సభ్యులు ఫిన్లాండ్ లో ఉండడంతో ఆ దేశం గురించి కూడా ఆలోచన చేస్తున్నారు. హసీనా, రెహానా ఢిల్లీలోనే రహస్య ప్రాంతంలో ఉన్నారు.

**రాజీనామాకు ముందు పెద్ద డ్రామా :** అకస్మాత్తుగా సోమవారం హసీనా రాజీనామాకు ముందు ఏం జరిగింది..? పెద్ద డ్రామానే నడిచిందని తెలుస్తోంది. ఆ రోజు ఉదయం అధికారిక నివాసంలో త్రివిధ దళాధిపతులు, ఉన్నతాధికారులతో భేటీ అయిన హసీనా.. ఆందోళనలను అడ్డుకోలేకపోతుండడంపై మండిపడ్డారు. పరిస్థితిని చక్కదిద్దాలని కోరగా.. ఆ దశ ఎప్పుడో దాటిపోయిందని వారు బదులిచ్చారు. రాజీనామా చేయాలని 4 గంటల పాటు ప్రయత్నించి ఒప్పించారు. ఇదే ఉత్తమ మార్గం అని రెహానాతో కూడా చెప్పించారు. మరోవైపు బయట.. విద్యార్థులు, యువకులు కర్ఫ్యూను ధిక్కరించి ప్రధాని అధికార నివాసం ముట్టడికి పూనుకున్నారు. కనీవినీ ఎరగని విధంగా ఢాకా వీధుల్లో పోటెత్తారు. 'పరిస్థితి చేయి దాటుతోంది. గంటలోపే జనం వచ్చిపడొచ్చు. 45 నిమిషాల్లో అంతా సర్దుకుని వెళ్లిపొండి' అని హసీనాకు సైనిక ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. మొదట అంగీకరించకున్నా.. విదేశాల్లో ఉన్న కుమారుడు కూడా ఫోన్లో అదే మాట చెప్పడంతో హసీనా కదిలారు. ప్రజలనుద్దేశించి మాట్లాడతానని కోరినా, అంత సమయం లేదనడంతో భారంగా నిష్క్రమించారు. ఇంటి ఆవరణలో సిద్ధంగా ఉన్న హెలికాప్టర్ లో ఎక్కి అధ్యక్ష నివాసం చేరుకుని రాజీనామా సమర్పించారు. అక్కడినుంచి విమానాశ్రయానికి వచ్చారు. సైనిక విమానంలో భారత్ కు వచ్చారు.

**అమెను మాకు అప్పగించండి :** హసీనాను తమకు అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) సంయుక్త కార్యదర్శి, సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ (ఎస్ఈబీఏ) అధ్యక్షుడు ఏఎం మహబూబ్ ఉద్దీన్ ఖోకాన్ భారత్ ను కోరారు. రెహానాను కూడా అప్పగించాలని విన్నవించాడు. బార్ అసోసియేషన్ ఆడిటోరియంలో అతడు మీడియాతో మాట్లాడాడు. భారత్ తో స్నేహం కోరుకుంటున్నామని అంటూనే.. పారిపోయి విదేశంలో తలదాచుకుంటున్న హసీనాను అరెస్ట్ చేసి తమకు అప్పగించాలనడం గమనార్హం. అమాయకుల మరణానికి హసీనానే కారణమని ఆరోపించారు. దేశంలో ఎమర్జెన్సీ విధించాలని, వారం పది రోజుల్లో సుప్రీం కోర్టు న్యాయవాదులు రాజీనామా చేసి అవినీతికి వ్యతిరేకంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని కూడా కోరడం గమనార్హం.

## భారతీయ టెకీలకు శుభవార్త!

ప్యానెల్.. టెకీలు, వారి జీవిత భాగస్వాములకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అమెరికాలో జన్మించిన టెకీలు వేసిన పిటిషన్ ను కోర్టు తోసిపుచ్చింది. అమెరికాలో ఉద్యోగాలను కాపాడాలని.. వాటిని అమెరికన్లకే కేటాయించాలని ఆ దేశ టెకీలు.. 'సేవ్ జాబ్స్ అమెరికా' పేరిట ఒక గ్రూపుగా ఆవిర్భవించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హెచ్1బీ వీసా కింద అమెరికాలో ఉన్న విదేశీ టెకీల భార్యలు/భర్తలు అమెరికాలో ఉద్యోగం చేయకుండా అడ్డుకోవాలని కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను కోర్టు తోసిపుచ్చింది. బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు చేసిన రూల్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. భారతీయ టెకీల భార్యలు/భర్తలు సైతం అమెరికాలో ఉద్యోగం చేసుకోవచ్చని వెల్లడించింది. బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 2015లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (ఈఏ ) ప్రవేశపెట్టిన రూల్ ప్రకారం.. హెచ్1బీ వీసా హోల్డర్‌ల జీవిత భాగస్వాములు అమెరికాలో పనిచేసుకోవచ్చు. హెచ్1బీ వీసాదారులకు వ్యతిరేకంగా సేవ్ జాబ్స్ అమెరికా గ్రూప్ కోర్టును ఆశ్రయించింది. ఒబామా కాలంలో తీసుకొచ్చిన రూల్ అమెరికాలో ఉద్యోగాలకు ముప్పు కలిగిస్తుందని అభ్యంతరం వ్యక్తం చేసింది. అయితే న్యాయస్థానం ఈ రూల్ ను సమర్థించింది. డిపార్ట్ మెంట్ ఆఫ్ హోం ల్యాండ్ సెక్యూరిటీ విభాగానికి ఈ రూల్ ను అమలు చేయడానికి అధికారం ఉందని పేర్కొంది. కాగా ప్రపంచ ప్రఖ్యాత దిగ్గజ కంపెనీలు.. గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటివి ఈ రూల్ కు గతంలోనే మద్దతు ఇచ్చాయి. మంచి నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులను నియమించుకుంటే తమకే కాకుండా అమెరికా ఆర్థిక వ్యవస్థ పటిష్టవంతం కావడానికి కూడా ఉపకరిస్తాయని పేర్కొన్నాయి. హెచ్1బీ వీసాదారులను శాశ్వత నివాస హోదా పొందేలా ప్రోత్సహించడంతోపాటు వారి జీవిత భాగస్వాములకు ఇచ్చే హెచ్4 వీసాదారులకు కూడా ఉద్యోగాలు చేసుకునే అవకాశమిస్తే టెక్ పరిశ్రమల్లో వినూత్న ఆవిష్కరణలు సాధ్యమవుతాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి. అంతేకాకుండా పోటీతత్వం ఏర్పడుతుందని పేర్కొంటున్నాయి.

## కూటమి సీరియస్ !

పీలా గోవింద సత్యనారాయణకే చాన్స్ అని అంటున్నారు. ఆయన 2014 నుంచి 2019 దాకా అయిదేళ్ళ పాటు అనకాపల్లి ఎమ్మెల్యేగా వ్యవహరించారు. 2019లో ఓటమి పాలు అయ్యారు. 2024లో జనసేన కోసం సీటు త్యాగం చేశారు. బలమైన గవర సామాజిక వర్గానికి చెందిన పీలాకు అంగబలం అర్ధ బలం సంపూర్ణంగా ఉన్నాయి. ఎమ్మెల్సీ సీటు గెలవాలంటే ఇవి చాలా అవసరం. మరో వైపు చూస్తే టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్సీ సీటుని ఎలాగైనా గెలుచుకోవాలని ఒక స్ట్రాంగ్ టీం ని రెడీ చేశారు.మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవికుమార్ లతో పాటు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కి ఎమ్మెల్సీ బాధ్యతలు అప్పగించారు అని అంటున్నారు. వైసీపీ వైపు చూస్తే మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, బూడి ముత్యాలనాయుడు, అంబటి రాంబాబులను రంగంలోకి దింపుతున్నారు. బుధవారం తాడేపల్లి లోని తన క్యాంప్ ఆఫీసులో జగన్ అరకు పాడేరులకు చెందిన ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో కీలక సమావేశం నిర్వహించారు. మొత్తం ఆరు వందలకు పైగా ఎంపీటీసీలు ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారిలో వైసీపీకి అత్యధికంగా అరకు, పాడేరులలో గెలిచిన వారు ఉన్నారు. దాంతో మొదట వారితోనే సమావేశాన్ని జగన్ నిర్వహించారు. అరకు పాడేరు ఎమ్మెల్యేలు కూడా వైసీపీకి చెందిన వారే కావడంతో పాటు అరకు ఎంపీ కూడా వైసీపీ వారే అవడంతో పార్టీకి చెందిన ఎంపీటీసీలు జెడ్పీటీసీలను కాపాడుకోవడం తో పాటు ఎన్నికల్లో ఎలా గెలవాలి అన్న దాని మీద జగన్ దిశా నిర్దేశం చేశారు. విశాఖ రూరల్ జిల్లాతో పాటు విశాఖ సిటీలోని కార్పోరేటర్లతో జగన్ గురువారం సమావేశం నిర్వహించనున్నారు. ఇక క్యాంప్ రాజకీయాలు కూడా మొదలవుతున్నాయి. టీడీపీ వైసీపీ రెండూ స్థానిక ప్రజా ప్రతినిధులతో క్యాంపులను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నాయి. దాంతో తన బలం ఎక్కడా చెక్కుచెదరకుండా ఉండేందుకు రెండు పార్టీలు స్థానిక ప్రజా ప్రనిధులను కాపాడుకోవడం ఒక్కటే మార్గమని చూస్తున్నాయి. మొత్తం మీద చూస్తే జగన్ పూర్తిగా విశాఖ ఎమ్మెల్సీ ఎన్నిక మీద ఫోకస్ పెట్టారు. ఎలాగైనా గెలిచి తీరాల్సిందే అని ఆయన భావిస్తున్నారు. అదే టైం లో టీడీపీ కూటమి కూడా సీరియస్ గానే ఉంది. దాంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఫలితం ఎలా ఉంటుందో తెలియదు కానీ మినీ రాజకీయ కురుక్షేత్రానికి రంగం సిద్ధం అయింది. దానికి విశాఖ వేదికగా మారింది.

## కేటీఆర్ ఘాటైన ట్వీట్

చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అధికార కాంగ్రెస్ లోకి జంప్ అవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ పై పెద్ద వదంతి మొదలైంది. బీఆర్ఎస్ ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి సహకరించిందని ఫలితంగానే బీజేపీకి 8 స్థానాలు దక్కాయనేది ప్రధాన ఆరోపణ. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆ పార్టీ లోక్ సభ ఎన్నికల్లో ఓటమి పాలవడమే దీనికి నిదర్శనమని అధికార కాంగ్రెస్ నేతలు విమర్శించారు. రాజకీయంగా ఇవి ఎలా ఉన్నా.. బీఆర్ఎస్ పలుచోట్ల డిపాజిట్లు కోల్పోవడంతో విమర్శలకు ఊతం ఇచ్చింది. మరోవైపు ఢిల్లీ మద్యం స్కాంలో జైలుకెళ్లిన కవితను బయటకు తీసుకురావడానికి బీజేపీతో బీఆర్ఎస్ ఒప్పందం కుదుర్చుకుందనే ఆరోపణలూ ఉన్నాయి. పలు మీడియా సంస్థలు కూడా ఈ మేరకు కథనాలు ప్రచురించాయి. గతంలో బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా పనిచేశారంటూ ఇబ్బందులు పెట్టిన ఓ జర్నలిస్టుకు చెందిన మీడియాలోనూ ఇలాంటి విలీన కథనాలు వచ్చాయి.

**బీజేపీతో సత్సంబంధాలుండడంతో :** బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ కథనం ఇచ్చిన మీడియా అధినేతకు జాతీయ స్థాయిలో బీజేపీతో సంబంధాలుండడంతో సంచలనంగా మారింది. ఈ మీడియా అధినేత గతంతో స్థాపించిన నెట్ వర్క్ ను బీజేపీ జాతీయ నేతలే ఆవిష్కరించారు. అయితే, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఆయనను టార్గెట్ చేసి బయటకు పంపించింది. విలీనం కొద్ది రోజుల్లోనే అంటూ పేర్కొనడం కూడా గమనార్హం. ఆయన అంత కచ్చితంగా చెబుతుండడంతో సంచలనంగా మారింది. కొద్ది రోజుల కిందట బీజేపీలో విలీనం అంశంపై బీఆర్ఎస్ ఒకప్పటి మిత్రపక్షం అయిన ఎంఐఎం ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

**కేటీఆర్ మండిపాటు :** బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కథనాలను మరీ ముఖ్యంగా ఆ మీడియా సంస్థలో కథనం రావడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ సేవలందిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. తమపై కథనాలు రాసినవారు వెంటనే ఖండన తెలియజేయాలని డిమాండ్ చేశారు. పడతాం.. లేస్తాం.. తెలంగాణ ప్రజలకు సేవ చేస్తాం.. అని కేటీఆర్ కుండబద్దలు కొట్టారు.

## జగన్ అక్రమాస్తుల కేసు...

సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. దీనిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి.. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్ వెస్టిగేషన్ (సీబీఐ)పై అసహనం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా సీబీఐ మే 2న దాఖలు చేసిన అఫిడవిట్ లో పొందుపరిచిన అంశాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో.. కోర్టు ఇచ్చిన ఆదేశాలు తప్పు అంటూ కాలయాపన చేస్తున్నారయని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో.. దీనికీ ట్రయిల్ కూ సంబంధం లేదని వెల్లడించారు. ఈ సందర్భంగా స్పందించిన రఘురామ తరుపు న్యాయవాది కీలక అంశాన్ని లేవనెత్తారు. ఈ క్రమంలో.. ఆరుగురు జడ్జిలు మారిపోవడం, రిటైర్డ్ కావడం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మరోపక్క... డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని.. ట్రయల్ ముందుకు సాగకుండా ఇది అడ్డంకిగా మారుతోందని సుప్రీంకోర్టుకు సీబీఐ తెలిపింది. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం... తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశార్జ్ చేస్తున్నామని, తమకు ఎలాంటి అడ్డంకి లేదని తెలిపింది. కాగా... జగన్ అక్రమాస్తుల కేసులపై రఘురామ కృష్ణం రాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఈ కేసులను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని, ఇదే సమయంలో జగన్ బెయిల్ రద్దు చేసి విచారణ వేగవంతం చేయాలంటూ రఘురామ పిటిషన్ లో పేర్కొన్నారు! దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు సీబీఐపై అసహనం వ్యక్తం చేసింది.

## వివేకా కుమార్తె!

విరుచుకుపడింది! అయితే ఎన్నికలు పూర్తయ్యి ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఈ విషయం ఇప్పటికే చంద్రబాబు ఈ విషయంపై స్పందించారు. "హూ కిల్డ్ బాబాయ్" అనే ప్రశ్నకు త్వరలో సమాధానం వస్తుందని చెప్పారు. ఈ నేపథ్యంలో తాజాగా వివేకా కుమార్తె సునీత.. ఏపీ హోంమంత్రి అనితను కలిశారు. అవును... వైఎస్ వివేకా కుమార్తె సునీత, ఏపీ హోంమంత్రి అనితను కలిశారు. తన తండ్రి హత్య కేసులో జరిగిన అన్యాయాన్ని ఆమె ఈ సందర్భంగా మంత్రికి వివరించారని తెలుస్తోంది. వివేకా హత్య తదనంతర పరిణామాలను ఆమె హోంమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో హంతకులకు అండగా స్థానిక పోలీసులు నిలిచారని ఆమె ఆరోపించారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో... నాటి ప్రభుత్వ హయాంలో హంతకులకు అండగా నిలిచిన పోలీసులపైనా చర్యలు తీసుకోవాలని ఏపీ హోంమంత్రిని సునీత కోరారని సమాచారం. ఈ సందర్భంగా స్పందించిన హోంమంత్రి అనిత... ఈ కేసు సీబీఐ విచారణలో ఉన్నందున ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు! ఇదే సమయంలో... తప్పు చేసిన పోలీసులను వదిలిపెట్టేది లేదని ఆమె స్పష్టం చేశారు.

## ఎడిటర్ వాయిస్

# ప్రజాగ్రహ జ్వాల!

పదహారేళ్లపాటు హసీనా ఏలుబడి అప్రతిహతంగా సాగింది. బంగ్లాదేశ్ జాతిపిత ముజిబుర్ రెహ్మాన్ కుమార్తెగా, తండ్రిని, తన కుటుంబాన్ని సైనిక కుట్రలో కోల్పోయిన ఆమె పచ్చి నిరంకుశవాదిగా తయారవడం విచిత్రం. బంగ్లా విమోచన సందర్భంలో పాక్ అనుకూల మత ఛాందస వాదులు, వారి మద్దతుదారుల మారణకాండలో దాదాపు 30 లక్షల మంది పౌరులు బలయ్యారు. 1975లో అప్పటి అధ్యక్షుడైన తన తండ్రి హత్య సమయంలో సమయంలో జర్మనీలో ఉండి, ప్రాణాలతో బయటపడిన హసీనా ఆరేళ్లపాటు భారతదేశంలో ఆశ్రయం పొందారు. 1981లో సొంత గడ్డపై అడుగుపెట్టిన ఆమె అనేక ఆటుపోట్లతోపాటు 19 సార్లు హత్యాయత్నాలను సైతం ఎదుర్కొన్నారు. ఆమె హయాంలో దక్షిణాసియాలో రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. మనదేశానికి మిత్రదేశంగా ఉంటూ పలు అభివృద్ధి పనులు చేపట్టారు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) చీఫ్ ఖలీదా జియా అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య భారతంలో పాక్ అనుకూల గ్రూపులు విధ్వంసానికి పాల్పడగా, హసీనా వాటికి అడ్డుకట్ట వేశారు. మిలట్రీ నియంత, ఖలీదా జియా భర్త జియావుర్ రహమాన్ ఏలుబడిలో ముస్లిం ఛాందసవాదులను ప్రోత్సహించి, ఇస్లామిక్ దేశంగా మార్చేందుకు ప్రయత్నించగా, అందుకు భిన్నంగా హసీనా లౌకిక మార్గాన్ని ఎంచుకుని భారత్, చైనాలతో సత్సంబంధాలు కొనసాగించారు. నయా ఉదారవాద విధానాల అమలుకు పోటీపడటంతో అవినీతి పెచ్చుమీరింది. బ్యాంకులకు ఎగవేతలు, కుంభకోణాలు సర్వసాధారణమయ్యాయి. ఆర్థిక అసమానతలు ఆకాశాన్నంటాయి. నిరుద్యోగం తీవ్రరూపం దాల్చింది. ద్రవ్యోల్బణం పదిశాతానికి ఎగబాకింది. సామాన్యుల జీవితాలు అతలాకుతలమయ్యాయి. భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియాను, ప్రతిపక్షాలను అణచివేశారు. సర్వాధికారాలు గుప్పెట్లో పెట్టుకుని, కోర్టులు సైతం నోరుమెదపకుండా చేశారు. పోలీసులు, సైన్యంలో అవినీతి పెచ్చుమీరింది. కిందిస్థాయిలో ఎన్నికలు నిర్వహించకుండా ప్రజాస్వామ్యం గొంతునొక్కారు. ఈ పరిణామాలు ప్రజల్లో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకతను పెంచాయి. ఈ ఏడాది జనవరిలో జరిగిన ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి అవామీలీగ్ అధికార పగ్గాలు చేపట్టినా పోలింగ్ 41 శాతమే నమోదైంది. ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరించాయి. పది వేల మంది వరకూ ప్రతిపక్ష కార్యకర్తలు జైలులోకి నెట్టబడ్డారు. ప్రతిపక్ష నేత ఖలీదా జియా 17 ఏళ్లుగా గృహ నిర్బంధంలోనే ఉన్నారు. బంగ్లా విమోచన యోధుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో యూనివర్శిటీల్లో గత జూన్‌లో ఆందోళనలు పెల్లుబికాయి. సుప్రీంకోర్టు దాన్ని ఐదు శాతానికి, మొత్తంగా రిజర్వేషన్లను ఏడుశాతానికి పరిమితం చేసినా నిరసన జ్వాలలు చల్లారలేదు. చిట్టచివరికి హసీనా రాజీనామా చేసి 45 నిమిషాల్లో దేశం విడిచి వెళ్లిపోవాలని, జాతినుద్దేశించి టివిలో మాట్లాడకూడదని సైన్యం ఆదేశించినట్లు వార్తలొచ్చాయి. ప్రస్తుతం భారత్‌లో ఉన్న ఆమె భవిష్యత్ కార్యాచరణ ఏమిటన్నది తెలియాల్సి ఉంది. భారత విదేశాంగ మంత్రి చెప్పినట్లు బంగ్లాదేశ్‌లో ఉన్న పది వేల మంది భారత విద్యార్థుల భద్రత దృష్ట్యా అక్కడి సైన్యంతో సంప్రదింపులు జరిపి, భద్రంగా తీసుకురావడం కేంద్రం కర్తవ్యం. ప్రజల మనోభావాలను గుర్తించకుండా నిరంకుశంగా వ్యవహరిస్తే.. ఎంతటి నేతలకైనా౫% ఎలాంటి దురవస్థ పడుతుందనే దానికి గత రెండు రోజుల బంగ్లాదేశ్ పరిణామాలు నిదర్శనం. శాంతి, సుస్థిరతలను పునరుద్ధరించేందుకు ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు కృషి చేయాలి. బాహ్య శక్తుల మద్దతుతో లబ్ధిపొందాలనుకునే మితవాద, ఛాందసవాద శక్తులకు అడుకట్ట వేయాలి. దేశం మళ్లీ సైన్యం గుప్పెట్లోకి పోకుండా ప్రజాతంత్ర శక్తులు తగు జాగ్రత్త వహించాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# నూతన ప్రభుత్వం ముందున్న విద్యారంగ సవాళ్లు



ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఏర్పడి 2 నెలలు కావస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలపై శ్వేత పత్రాలు విడుదల చేసింది. విద్యా రంగంపై కూడా శ్వేత పత్రం విడుదల చేసి ఉంటే, ఆ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు గురించి విస్తృతంగా చర్చ జరగటానికి అవకాశం ఉండేది. నూతన విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పాదయాత్ర చేసినప్పుడే అనేక అంశాలు ఆయన దృష్టికి వచ్చాయి. వాటిని పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల 5 రోజుల పాటు జరిగిన శాసనసభ, శాసనమండలి సమావేశాలలో చర్చకు వచ్చిన అనేక విద్యా రంగ సమస్యలపై అందరి అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకుంటామని మంత్రివర్యులు హామీ ఇచ్చారు.

**జీవో నెం.117, తరగతుల తరలింపు రద్దు :** గత ప్రభుత్వం వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి కొన్ని ప్రయత్నాలు చేసింది. కాని పాఠశాలల నిర్వహణలో విఫలమయ్యారు. జీవో నెం.117 ద్వారా హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపట్టి ఉపాధ్యాయ పోస్టుల సంఖ్యను తగ్గించారు. ఉపాధ్యాయులపై పని భారాన్ని పెంచారు. 'యాప్'ల సంఖ్య పెంచి ఉపాధ్యాయులు బోధనపై దృష్టి పెట్టలేని పరిస్థితి కల్పించారు. ఆనాటి ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తనిఖీల పేరుతో పాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురిచేశారు. అనేక మందిని చిన్న కారణాలతో సస్పెండ్ చేయడం, ఇంక్రిమెంట్లు 'కట్' చేయటం తదితర చర్యలు చేపట్టారు. ఉపాధ్యాయులు, అధికారులు ప్రశాంత వాతావరణంలో పని చేయలేని పరిస్థితిని ఆయన కల్పించారు. దీనితో పాటు ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతులను హైస్కూళ్లకు, కిలోమీటర్ లోపు స్కూళ్లను తొలి దశగా తరలించారు. దీనివల్ల ప్రాథమిక పాఠశాలలు నష్టపోయాయి. ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను ఆ విధంగా తరలించడం జాతీయ విద్యా హక్కు చట్టానికి పూర్తిగా విరుద్ధం. ప్రాథమిక పాఠశాల అంటే 1 నుంచి 5 తరగతులు లేక 1 నుంచి 8 తరగతులు అని జాతీయ విద్యా హక్కు చట్టం స్పష్టంగా చెప్పింది. పాఠశాల విద్యకు తీవ్ర నష్టం కలుగచేసిన జీవో నెం.117ను రద్దు చేయటమేకాక, హైస్కూళ్లకు తరలించిన 3,4,5 తరగతుల తరలింపును కూడా రద్దు చేయాలి.

ఇప్పుడు నూతన ప్రభుత్వం 'పని సర్దుబాటు' (వర్క్ అడ్జస్ట్‌మెంట్) ప్రక్రియను ప్రారంభించింది. ఉపాధ్యాయుల కొరత ఎదుర్కుంటున్న పాఠశాలల కొరత తీర్చటానికి 'పని సర్దుబాటు'కు పూనుకున్నది. కాని సర్దుబాటు ప్రక్రియ జీవో నెం.117 అనుగుణంగా జరుగుతున్నది. జీవో నెం.117 రద్దు చేసి, నూతన నిబంధనలు రూపొందించాలి. వాటికి అనుగుణంగా మాత్రమే 'పని సర్దుబాటు' ప్రక్రియ జరగాలి.

**ప్రాథమిక పాఠశాలల్లో మార్పులు :** రాష్ట్రంలో సుమారుగా 75 లక్షల మంది పాఠశాల విద్యను అభ్యసిస్తున్నారు. వీరిలో 50 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉండగా, 50 శాతం ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలల్లో చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమక్రమంగా పిల్లలు తగ్గిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం కలిగించవలసిన అవసరమున్నది. ముఖ్యంగా రాష్ట్రంలో 34 వేల ప్రాథమిక పాఠశాలలు ఉండగా, వీటిలో దాదాపు 20 వేల పాఠశాలల్లో పిల్లల సంఖ్య 30 కంటే తక్కువగా ఉన్నది. 2 గదుల్లో ఇద్దరు ఉపాధ్యాయులు 5 తరగతులు నిర్వహిస్తున్నారు. ఇవి తల్లిదండ్రుల విశ్వాసం పొందలేకపోతున్నాయి. ప్రతి గ్రామంలో ఒక మంచి ప్రాథమిక పాఠశాల 5 గదులు, ఐదుగురు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు, ఇతర సౌకర్యాలతో రూపుదిద్దుకోవలసిన అవసరమున్నది. గత తెలుగుదేశం పార్టీ పాలనా కాలంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాలల పేరుతో ఒక ప్రయత్నం జరిగింది. ప్రాథమిక పాఠశాలలను పటిష్టపరచటానికి ఒక స్పష్టమైన, నిర్దిష్టమైన ఆలోచనలతో ప్రణాళికను రూపొందించవలసిన అవసరమున్నది.

**సిలబస్, మీడియం మార్పులు :** గత ప్రభుత్వం సిలబస్, మీడియంలకు సంబంధించి ఎవరితో సంప్రదించకుండా ఏకపక్షంగా మార్పులు చేసింది. తెలుగు మీడియం మొత్తం రద్దు చేసి ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టింది. కనీసం సమాంతర మీడియంకు కూడా అవకాశం ఇవ్వలేదు. ప్రశ్నించిన వారిపై పేదల వ్యతిరేకులని ఎదురు దాడి చేసింది. హైస్కూళ్లలో సమాంతర మీడియం ప్రవేశ పెట్టవలసి ఉంది. అదేవిధంగా రాష్ట్ర సిలబస్‌ను రద్దు చేసి మొత్తం సి.బి.ఎస్.ఈ బోర్డుకు అనుబంధం చేశారు. దీనితో పదవ తరగతి విద్యార్థులకు రెండు రకాల పరీక్షలు అనగా 1000 పాఠశాలల విద్యార్థులకు సి.బి.ఎస్.ఈ బోర్డు, మిగిలిన పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర పరీక్షల బోర్డు నిర్వహిస్తుంది. దీనిపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలి. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐ.బి సిలబస్, టోఫెల్ విధానం, బైజూస్ విధానం పూర్తిగా రద్దు చేయాలి.

**ఉపాధ్యాయ పోస్టుల భర్తీ డిఎస్‌సి :** వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఒక డిఎస్‌సి కూడా నిర్వహించలేదు. శాసనమండలిలో చర్చ సందర్భంగా ఆనాటి విద్యామంత్రి బొత్స సత్యనారాయణ కేవలం 117 పోస్టులే ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఇటీవల జరిపిన ఎన్నికలలో నిరుద్యోగులు గత ప్రభుత్వంపై తీవ్రమైన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, మోగా డిఎస్‌సి ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. శాసనమండలిలో పి.డి.ఎఫ్, ఇతర ఎమ్మెల్సీలు కూడా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వీటన్నింటి ఫలితంగా నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మొదటి ఫైల్ మీద సంతకం చేశారు. టెట్ నోటిఫికేషన్ ఇచ్చారు. డిఎస్‌సి నోటిఫికేషన్ ఇచ్చి, పోస్టుల భర్తీ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా జాబ్ క్యాలెండర్ రూపొందించాలి.

**రెసిడెన్షియల్ పాఠశాలలు :** రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలు, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూళ్లతో పాటు 352 కస్తూరి బా బాలికల విద్యాలయాలు, 150 ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూళ్లు గ్రామీణ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, కస్తూరి బా విద్యాలయాలు, మోడల్ స్కూళ్లు విద్యాశాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్నాయి. ఈ స్కూళ్లను పటిష్ట పరచవలసిన అవసరమున్నది. ముఖ్యంగా కస్తూరి బా విద్యాలయాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది మొత్తం కాంట్రాక్ట్ పద్ధతిలో కొనసాగుతున్నారు. ఈ పోస్టులను మినిమం టైంస్కేల్ లోకి లేదా రెగ్యులరైజేషన్ లోకి మార్చవలసిన అవసరమున్నది. ఇతర గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేయాలి. పార్ట్-టైమ్, గెస్ట్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులకు కూడా ఉద్యోగ భద్రత, వేతనాల పెంపుదలకు సంబంధించి న్యాయం జరగాలి. గురుకులాల ఉపాధ్యాయులకు కూడా 010 సౌకర్యం కల్పించి, ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలి. మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయులకు కారుణ్య నియామకాలు, ప్రమోషన్లకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలి. గురుకుల పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఐ.ఐ.టి, నీట్, క్లాట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు శిక్షణ ఇచ్చే విధంగా ప్రణాళికను రూపొందించాలి.

**హైస్కూళ్లలో ప్లస్ 2 తరగతులు :** గత ప్రభుత్వం 292 హైస్కూళ్లలో ఎటువంటి సంసిద్ధత లేకుండా ప్లస్ 2 తరగతులు ప్రారంభించింది. సరైన సౌకర్యాలు లేకుండా ప్రారంభించటంతో దాదాపు అన్నిచోట్ల విద్యార్థుల చేరిక చాలా తక్కువగా ఉన్నది. ప్లస్ 2 తరగతులు విజయవంతం కావాలంటే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, భోజనంతో పాటు అధ్యాపకులను ప్రమోషన్లు ఇచ్చి నియమించాలి. ప్లస్ 2 కోసం తరగతి గదుల నిర్మాణం ప్రత్యేకంగా జరగాలి. హైస్కూళ్లలో ప్లస్ 2 ప్రవేశ పెట్టిన చోట్ల గ్రామాలలో విస్తృతంగా ప్రచారం జరగాలి. ముఖ్యంగా బాలికలను పెద్ద సంఖ్యలో చేర్చటానికి ప్రయత్నం జరగాలి.

**అధ్యాపకుల రెగ్యులరైజేషన్ :** రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయటానికి గత ప్రభుత్వం చట్టం చేసింది. దీనికి అనుగుణంగా జీవో నెం.114 విడుదల చేశారు. రాష్ట్రంలో 10,117 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్‌కు అర్హత కలవారిగా గుర్తించాలి. కానీ ఆచరణలో సుమారు 3 వేల మంది మాత్రమే రెగ్యులరైజ్ అయ్యారు. వివిధ కారణాలతో విద్యాశాఖలో రెగ్యులరైజేషన్ ప్రక్రియ ముందుకి కొనసాగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,600 మంది, డిగ్రీ కళాశాలల్లో 700 మంది, పాలిటెక్నిక్ కళాశాలల్లో 400 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజేషన్ చేయటానికి నూతన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసి ఉన్నది.

**రాష్ట్ర విశ్వవిద్యాలయాలు :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 24కిపైగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు పనిచేస్తున్నాయి. గత 15 ఏళ్లుగా విశ్వవిద్యాలయాలలో అధ్యాపక పోస్టులు భర్తీ కాకపోవటంతో విద్యా ప్రమాణాలు క్షీణించాయి. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ యూనివర్శిటీల సంఖ్య పెరిగిపోతున్నది. విశ్వ విద్యాలయాలలో సుమారు 5 వేలకు పైగా అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 2018లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా పరీక్ష నిర్వహించింది. ప్రభుత్వం మారటంతో ప్రక్రియ కొనసాగలేదు. నూతన ప్రభుత్వం న్యాయ వివాదాలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టి పోస్టులు భర్తీ చేయాలి. 2019-2024 మధ్య నియమితులైన వైస్ ఛాన్సలర్లు విశ్వవిద్యాలయాల అభివృద్ధి కంటే, రాజకీయాలకే ప్రాధాన్యత ఇచ్చారు. నూతన ప్రభుత్వం విద్యావేత్తలను, వివాద రహితులను గుర్తించి వైస్ ఛాన్సలర్లుగా నియమించాలి. యూనివర్శిటీల ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లలో కూడా విద్యావేత్తలతో పాటు సమాజంలో సంక్షేమం కోసం కృషి చేస్తున్న వారిని గుర్తించి నియమించాలి.

రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ 2019-24 మధ్య అనేక నిర్ణయాలు ఏకపక్షంగా చేశారు. డిగ్రీ అడ్మిషన్లకు ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టి, విద్యార్థులను క్షోభకు గురిచేశారు. డిగ్రీ విద్యార్థులకు ప్రవేశ పెట్టిన 'ఇంటర్న్ షిప్' సక్రమంగా అమలు జరగలేదు. డిగ్రీలో ప్రవేశ పెట్టిన మేజర్, మైనర్ సబ్జెక్టు విధానం వల్ల కొన్ని సబ్జెక్టులు నష్టపోతున్నారు. ఈ అంశాలపై నూతన విద్యామంత్రి అందరితో చర్చించి నిర్ణయాలు చేయాలి. ఎయిడెడ్ విద్యా సంస్థలకు సంబంధించి ప్రభుత్వ విధానం స్పష్టంగా ఉండేలా నిర్ణయాలు చేయాలి.

**సాంకేతిక విద్యాసంస్థలు :** రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 300 ఇంజనీరింగ్ విద్యా సంస్థలు సాంకేతిక విద్యా రంగంలో పని చేస్తున్నాయి. వీటిలో 280కి పైగా ప్రైవేట్ రంగంలోనే ఉన్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యం లో ఉన్న యూనివర్శిటీలలో గల ఇంజనీరింగ్ కళాశాలలను ఆధునీకరించవలసిన అవసరమున్నది. ఆ కళాశాలల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీలను ఐ.ఐ.టీల స్థాయిలో అభివృద్ధి చేయవలసిన అవసరమున్నది. ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల ల్లో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి పెంచటానికి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో శాశ్వత ప్రాతిపదికపై స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను అభివృద్ధి చేయాలి.

# చేనేతను ధ్వంసం చేస్తున్న బిజెపి విధానాలు



స్వాతంత్ర్యోద్యమ సమ యంలో 1905 ఆగస్టు 7న కలకత్తాలో మొదలైన స్వదేశీ ఉద్యమంలో భాగంగా విదేశీ వస్త్ర బహిష్కరణ, స్వదేశీ వస్త్ర నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ఆ రోజును గుర్తు చేసుకుంటూ జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నాం. కానీ నాటి బ్రిటిష్ పాలకులు అనుసరించిన చేనేత వ్యతిరేక విధానాలతో పాటు స్వతంత్ర భారతదేశ పరిపాలనలో చేనేతను ధ్వంసం చేసేలా రూపొందిన విధానాలను నేడు బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్నది. చేనేత రంగానికి కేటాయించిన పదకొండు రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకుండా, చేనేత రిజర్వేషన్ చట్టంలోని ఉత్పత్తులకు మిల్లుల్లో అవకాశాలను కల్పిస్తున్నది. నేడు పోచంపల్లి టై అండ్ డై ఇక్కత్ చీరలు, కరీంనగర్ చెద్దర్లు, వరంగల్ దర్రీస్, సిద్దిపేట గొల్లభామ చీరలు, గద్వాల కాటన్ చీరలు, ధర్మవరం, కంచి, బెనారస్, మంగళగిరి, వెంకటగిరి మొదలగు వస్త్రాలు మిల్లులపై తయారవుతున్న వాటిని నిలువరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదు. దీనిలో చేనేతను ధ్వంసం చేసే ఆలోచనలే కనబడుతున్నాయి తప్ప మరొకటి కాదు. చేనేత కార్మికులు పోరాడి సాధించుకున్న జాతీయ చేనేత బోర్డును రద్దు చేయడం, మహాత్మా గాంధీ బునకర్ బీమా యోజన, ఐసిఐసిఐ లాంబార్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్, చేనేత కార్మికుల హౌస్ కం వర్క్ షెడ్ లాంటి పథకాలను బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రద్దు చేయడంతో పాటు, చేనేత ముడి సరుకులైన యారన్‌పై ఐదు శాతం, రంగులు, రసాయనాలపై 5-12 శాతం జీఎస్టీని విధించి చేనేత కార్మికులకు ముడి సరుకులు అందుబాటులోకి లేకుండా చేసింది. అదే విధంగా చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని విధించి చేనేత వస్త్ర వినియోగ దారులకు, చేనేత వస్త్రాలు అందుబాటులో లేకుండా దూరం చేసి చేనేత వస్త్ర మార్కెట్‌ను దెబ్బ తీసింది. చేనేత పరిశ్రమ, కార్మికుల ఉపాధి సంక్షేమం, అభివృద్ధి కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మిల్లు రంగాలకే పెద్ద ఎత్తున నిధులను కేటాయించి చేనేత విధ్వంస విధానాలను రూపొందించి అమలు చేస్తున్నది. నాటి బ్రిటీష్ పాలకులపై మిల్లు వస్త్రాలకు వ్యతిరేకంగా గ్రామీణ ఉపాధి రంగమైన చేనేతను కాపాడుకోవాలని ఆగస్టు 7న మహత్తర ఉద్యమ ప్రస్థానం ప్రారంభమైన రోజు. నేడు స్వతంత్ర భారతదేశ పాలకులు అనుసరిస్తున్న చేనేత వ్యతిరేక విధానాలపై నాటి ఉద్యమ స్ఫూర్తిని తలుచుకొని ఉద్యమించాల్సిన అవసరం చేనేత కార్మికులపై, అభిమానులపై ఉన్నది. ఆ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించడమే నిజమైన చేనేత దినోత్సవం.

## భక్తి వాయిస్

# మంగళగౌరీ వ్రతం

భారతీయ సంస్కృతి సంప్రదాయాలలో 'శ్రావణ మాసం' అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంది. ఈ మాసంలో అందరి ఇళ్లు మామిడి తోరణాలు, పసుపు గడపలతో, ముత్తైదువుల రాకపోకలతో కళ కళలాడుతూ ఉంటాయి. ఈ మాసంలోముఖ్యమయినవి శ్రీ వరలక్ష్మి వ్రతం మరియు శ్రీ మంగళ గౌరీ వ్రతం. శ్రవణ మాసం లో వచ్చే నాలుగు మంగళవరాలు మంగళ గౌరీని పూజించాలి. పార్వతి దేవి కి మరొక పేరు (గౌరీ ) మంగళ గౌరీ. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలకు సౌభాగ్యకరమైన "ఐదవతనం" కలకాలం నిలుస్తుందని ప్రతీతి. ఈ వ్రతాన్నిగురించి స్వయంగా శ్రీ కృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. ఒకసారి ద్రౌపది శ్రీ కృష్ణుని వద్దకు వెళ్లి "అన్నా!మహిళలకు వైధవ్యాన్ని కలిగించని వ్రతం ఏదైనా ఉంటే చెప్పు" మని అడగగా, శ్రీ కృష్ణుడు వెంటనే "మంగళగౌరీదేవి మహాదేవత. ఆది పరాశక్తియే మంగళగౌరీగా ప్రసిద్ధిచెందింది. త్రిపురాసుర సంహార సమయంలో పరమశివుడు మంగళగౌరీదేవిని పూజించి విజయం సాధించాడు. అంగారకుడు మంగళగౌరీ దేవిని పూజించి గ్రహరాజై, మంగళవారానికి అధిపతిగా వెలుగొందుతున్నాడు. ఆ మంగళగౌరీని పూజిస్తూ, శ్రావణ మాస మంగళవారాలలో వ్రతాన్నిఆచరించినట్లయితే వైధవ్యం ప్రాప్తించదు. ఈ వ్రతాన్ని ఆచరించినవారు సకల సౌభాగ్యాలతో వర్ధిల్లుతారు" అని చెప్పాడని పురాణ కథనం. పురాణకాలం నుంచీ ఈ వ్రతం ఆచరణలో ఉన్నట్లు తెలుస్తోంది.

మంగళగౌరీ వ్రతాన్ని ఎవరు చేయవచ్చు?

శ్రావణంలోని ప్రతి మంగళవారం కొత్తగా పెళ్లైన స్త్రీలు మాంగల్యానికి అధిదేవత 'గౌరీదేవి'ని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. అలా



కొత్తగా వివాహమైన స్త్రీలు తమ మాంగల్యాన్ని పదికాలలపాటు పచ్చగా కాపాడమని కోరుతూ వివాహమైన సంవత్సరం మొదలు కొని ఐదేళ్లపాటు ఆచరించే వ్రతమే 'మంగళగౌరీ వ్రతం'. శ్రావణ మాసంలో ఎన్ని మంగళ వారాలు వస్తాయో అన్ని మంగళవారాలు ఈ వ్రతం చేసి మంగళగౌరీని పూజిస్తారు. వివాహమైన మొదటి సంవత్సరం పుట్టినింటిలోనూ, ఆ తరువాతి నాలుగు సంవత్సరాలు అత్తవారింటి లోనూ ఈ వ్రతాన్ని ఆచరించుకుంటారు. ఈ వ్రతం చేయడం వలన భోగభాగ్యాలే కాక, దీర్ఘ సుమంగళి భాగ్యం కూడా స్వంతమవుతుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అందువలన పరమ శివుడు కూడా మంగళగౌరీని ఆరాధించి త్రిపురాసుర సంహారం చేశాడని ప్రతీతి.

**మంగళగౌరీ వ్రత నియమాలు :** తొలిసారిగా నోమును ప్రారంభించేటప్పుడు వ్రతం చేస్తున్నవారి తల్లి ప్రక్కనే వుండి వ్రతాన్ని చేయించడం శ్రేష్ఠం. అలాగే తొలి వాయనాన్ని తల్లికే ఇవ్వడం మంచిది. ఒకవేళ తల్లి లేకపోయినట్లయితే అత్తగానీ, లేదా ఇతర ముత్తైదువుల సహాయంతోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. వ్రతాన్నిఆచరించే మహిళలు తప్పనిసరిగా కాళ్ళకు పారాణి పెట్టుకోవాలి. వ్రతాన్ని పాటించే రోజు రాత్రి ఉపవాసం ఉండాలి. వ్రతాన్ని ఆచరించే నాటి ముందు రోజు, వ్రతం రోజూ దాంపత్య సుఖానికి దూరంగా ఉండాలి. వ్రతానికి తప్పనిసరిగా ఐదుగురు ముత్తైదువులను పేరంటానికి పిలిచి వారికి వాయనములు ఇవ్వాలి. (శక్తిని బట్టి వారి వారి ఆచారం ప్రకారం వాయనములు యివ్వవచ్చును) ఒకే మంగళగౌరీదేవి విగ్రహాన్ని ఆ నెలలో వచ్చే అన్ని వారాల్లో ఉపయోగించాలి. వారానికొక కొత్త విగ్రహాన్ని ఉపయోగించకూడదు. ఆ సంవత్సరం వ్రతం పూర్తయిన తరువాత, వినాయక చవితి పండుగ తరువాత, వినాయకుడి నిమజ్జనంతో పాటు అమ్మవారినీ నిమజ్జనం చేయాలి. పూజకు గరికె, ఉత్తరేణి, తంగేడుపూలు తప్పనిసరిగా వాడాలి.

మంగళగౌరీ వ్రతానికి కావలసిన వస్తువులు : పసుపు, కుంకుమ వాయనమునకు అవసరమైన వస్తువులు. ఎర్రటి రవికె గుడ్డ, గంధము, పూలు, పండ్లు, ఆకులు, వక్కలు, తోరములకు దారము, టెంకాయ, పసుపుతాడు , దీపపు కుందులు -2, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన హారతి పళ్ళెం, గోధుమపిండితో గానీ, పూర్ణంతో గానీ చేసిన ఐదు ప్రమిదలు, కర్పూరం , అగరవత్తులు, బియ్యము, కొబ్బరిచిప్ప ,శనగలు, దీపారాధనకు నెయ్యి మొదలైనవి.

మంగళగౌరీని ప్రతిష్టించుకునే విధం : వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నేలేచి తల స్నానం చేసి, ఇంటిని శుభ్రంగా కడగాలి. పూజగదిలో గానీ, ఇంట్లో వ్రతం చేయదలుచుకున్న ప్రాంతంలో గానీ, ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో అష్టదళ పద్మములను ముగ్గుగా తీర్చిదిద్దాలి. దానిపైన బియ్యాన్ని పోసి బియ్యం పై ఒక కొబ్బరి చిప్పను ఉంచాలి. దానిమీద జాకెట్ బట్ట ఉంచి, తమలపాకులను పెట్టి, ఆ పైన మంగళగౌరీని ప్రతిష్టించుకోవాలి. మంగళగౌరీని సాధారణంగా పసుపుతో చేసుకోవటం మంచిది. అయితే ఒక మాసమంతా ఉంచుకోవాలి కాబట్టి, పసుపుకు గోధుమ పిండిని కలిపి మంగళగౌరీని తయారు చేసుకోవాలి. మంగళగౌరీని ఐదు ముఖాలతో తయారు చేసుకోవాలి. అంటే పసుపు, గోధుమ పిండి మిశ్రమముతో ఒక పీఠముగా చేసుకుని, దానిపై నాలుగు మూలలా చిన్న స్తంభాలుగా ఉంచాలి. వాటి మధ్యలో ఐదవదాన్నిఉంచాలి. ఈ విధంగా మంగళగౌరీని ఐదు ముఖాలతో తయారు చేసుకుని పీఠముపై ప్రతిష్టించి, కుంకుమ, పూలను అలంకరించాలి. పైన చెప్పినటువంటివే ప్రస్తుతం "మంగళగౌరీ" విగ్రహాలు వెండి లేదా బంగారపువి మార్కెట్టులో లభిస్తున్నాయి. కొందరు వాటిని కూడా ఉపయోగిస్తున్నారు. వాటిని ఉపయోగించి లేదా పసుపుతో చేసి ప్రతిష్టించుకోవాలి లేక గౌరీ దేవి ఫొటోని కూడా పూజించవచ్చు. పూజా పీఠాన్ని ఎవరి శక్తి కొద్దీ వారు అలంకరించు కోవచ్చు. ఈ విధంగా అమ్మవారిని ప్రతిష్టించుకుని వ్రతాన్నిచేసుకోవాలి.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

గురువారం/ ఆగస్టు/8/2024

04

www.viswamvoice.com


### వైద్య కళాశాల విషయంలో

# గత పాలకులు అవినీతి పాల్పడ్డారు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం, తదితర అంశాల్లో అవినీతి జరిగిందని, రాజమండ్రి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్యాకల్టీ, సిబ్బంది కొరత చాలా ఉందని, వైద్య కళాశాల పరిస్థితి ఇలా ఉంటే విద్యార్థులకు మెరుగైన బోధన ఎలా అందుతుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సెంట్రల్ జైల్ ఎదురు రోడ్డులో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలను బుధవారం ఆయన కూటమి నాయకులు, కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్యాకల్టీ, ప్రొఫెసర్లు ఇలా 650 మంది సిబ్బంది కావాల్సిన అవసరం ఉందన్నారు. కానీ 338 సిబ్బంది మంది మాత్రమే ఉన్నారని ఇంకా 314 ఖాళీలు భర్తీ చేయాల్సి ఉందన్నారు. కళాశాలలో మౌలిక వసతులు లేవన్నారు. శాశ్వత భవనాలు, నిర్మాణం చాలా జాప్యంగా జరుగుతోందని, ఇలా చాల

- ప్రభుత్వ వైద్య కళాశాలలో సిబ్బంది కొరత ఉంది
- అధికంగా మంజూరైనా నియామకాల్లేవు
- గత పాలకుల నిర్వాకం అలా ఉంది
- కళాశాలలో సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు
- వైకాపా వారు గాడిదలు కాచారా..?
- సిబ్బంది కొరత... ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విషయాలను వైద్య శాఖ మంత్రి దృష్టిలో పెట్టాము
- ఒక్కొక్కటిగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నాం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ప్రభుత్వ వైద్య కళాశాల పరిశీలన చేసి మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





లోటుపాట్లు ఉన్నాయన్నారు. గతంలో వైయస్ఆర్ సీపీ ఇలా ప్రశ్నించిన వారు ఎవ్వరూ లేరని, మెడికల్ కళాశాల పేరుతో భారీ అవినీతి జరిగిందని ఆరోపించారు. మన పక్క రాష్ట్రం తెలంగాణలో వైద్య కళాశాల నిర్మాణం కేవల్ల 150 కోట్లతో చేపడితే మన రాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం మాత్రం 450 కోట్లతో చేపట్టి అవినీతికి పాల్పడిరదని ఆరోపించారు. సౌకర్యాలు లేక విద్యార్థులు సతమతం అవుతున్నారని, ల్యాబ్స్ , మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని,బస్సులు ఉన్నా వాటిని నడపడానికి డ్రైవర్లు లేరన్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు మరుకుర్తి రవి యాదవ్, దాస్యం ప్రసాద్, చింతపల్లి నాని, సలాది ఆనంద్, చాపల చిన్నరాజు, వంజరపు శంకర్, కానేటి ప్రభు, కానేటి కృపామణి, ఆడారి లక్ష్మీ నారాయణ, వానపల్లి శ్రీనివాస్, భాషా తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా

## చేనేత కార్మికులను ఘన సన్మానం



**అమలాపురంటౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**

భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రధాన భూమిక పోషించిన చేనేత రంగానికి గౌరవమిస్తూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర దామోదర దాస్ మోడీ 2015 వ సంవత్సరం లో ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు చేనేత వస్త్రాలును మలికిపురం మండలం మోరి గ్రామంలో మహాత్మా గాంధీ ఖాదీ బండారు నందు చేనేత వస్త్రాలు ను కొనుగోలు చేసి అక్కడ ఉన్న చేనేత కార్మికులను ఘనంగా సన్మానించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





### అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా

## కొండేపూడి సత్యనారాయణ

**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :**

అమలాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కొండేపూడి సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బుధవారం ప్రెస్ క్లబ్ భవనంలో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కొండేపూడి సత్యనారాయణ గౌరవ అధ్యక్షులుగా చొల్లంగి అప్పాజీ, కార్యదర్శిగా దొమ్మేటి వెంకట్, కోశాధికారిగా గారపాటి పండు బాబు, ఆర్గనైజింగ్ కడలి సూరిబాబు, ఉపాధ్యక్షులుగా కానుబోయిన దుర్గాప్రసాద్, పొలమూరి సురేష్, సంయుక్త కార్యదర్శిగా కుడుపూడి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులుగా పెయ్యల వెంకటేశ్వరరావు, గుత్తుల మూర్తి, మోతా వెంకటేశ్వరరావు, ఊటాల చిరంజీవి దడాల త్రిమూర్తులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రంబాల సత్య నారాయణ, ముక్కామల చక్రధర్, వట్టికూటి గోవింద్, రెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రతినిధులు

## అధికారులకు సహకరించండి

### ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి :**

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలు పరిష్కారాన్ని కృషి చేయాలని అలాగే సమావేశాలకు హాజరయ్యేటప్పుడు అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరవు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు లేవనెత్తిన పలు సమస్యల పట్ల ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆయా శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. రహదారుల నిర్మాణం పై సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడడం జరిగిందని త్వరలోనే రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఇటీవల కొంతమంది డ్వాక్రా యానిమేటర్లపై వచ్చిన ఆరోపణల పట్ల పూర్తి వివరాలు అందజేయాలని ఎమ్మెల్యే ఆ శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచించారు. విద్యుత్ సమస్యల పట్ల వస్తున్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జి వి సరోవర రావు ఇంచార్జ్ తహసిల్దార్ పి. నాగ పద్మ లక్ష్మి, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి, ఎంపిటిసిలు సర్పంచులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## విశ్వంవాయిస్ ఎండి రాజు మృతి తీరని లోటు

### అమలాపురం ప్రెస్ క్లబ్ సంతాపం





**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్:** కామెర్ల వ్యాధితో అకాల మరణం చెందిన విశ్వం వాయిస్ న్యూస్ ఎండి ఖండవెల్లి డేవిడ్ రాజు మృతి పట్ల అమలాపురం ప్రెస్ క్లబ్ బుధవారం సంతాపం తెలిపారు. ఈనెల మూడవ తేదీ శనివారం విశ్వం వాయిస్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు మరణించిన విషయం తెలిసిందే. బుధవారం ప్రెస్ క్లబ్ భవనంలో కండవెల్లి డేవిడ్ రాజు సంస్మరణ సభ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రాజు మరణం తీరని లోటు అని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ అన్నారు. మండల విలేఖరిగా, స్టాఫ్ రిపోర్టర్‌గా, పలు దినపత్రికలలో పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేసుకున్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా విశ్వం వాయిస్ ఎడిటర్ ఖండవెల్లి సునీల్ జాన్ కుమార్ సోదరులు , మేనేజింగ్ డైరెక్టర్ రాజు సొంత పత్రికను " విశ్వం వాయిస్ దినపత్రిక "ను గత ఎనిమిది సంవత్సరాలుగా నడుపుతున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజు మరణం పట్ల పలువురు విలేకరులు , ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు రాజు మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ భవనంలో రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఖండవల్లి రాజు జోహార్ జోహార్ అంటూ నినాదాలు చేశారు. అమలాపురం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు చొల్లంగి అప్పాజీ కార్యదర్శి దొమ్మేటి వెంకట్ , గారపాటి పండు బాబు, కడలి సూరిబాబు, కానుబోయిన దుర్గాప్రసాద్, పొలమూరి సురేష్, కుడుపూడి సుబ్బారావు, పెయ్యల వెంకటేశ్వరరావు, గుత్తుల మూర్తి, మోతా వెంకటేశ్వరరావు, ఊటాల చిరంజీవి దడాల త్రిమూర్తులు, రంబాల సత్యనారాయణ, ముక్కామల చక్రధర్, వట్టికూటి గోవింద్, రెడ్డి బాబు తదితరులు రాజు మృతికి సంతాపం ప్రకటించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేనేత దినోత్సవ వేడుకలు




**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ :** ఏలేశ్వరం:ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం నందు చేనేత దినోత్సవాన్ని ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత చేనేత పరిశ్రమ యొక్క ఆవశ్యకత మరియు వారు పడే కష్టాలు గూర్చి విద్యార్థులకు వివరించారు.భారతదేశ చేనేత పరిశ్రమకు గొప్ప పరివడిల్లిన దేశమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థుల మధ్య చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు పరిష్కార మార్గాలనే అంశంపై వ్యాసరేసిన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేశారు. అదేవిధంగా పోస్టర్ ప్రజెంటేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అత్యుత్తమమైన పోస్టర్ తయారు చేసిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ డి చెన్నారావు, ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ ప్రయోగ మూర్తి ప్రగడ, అధ్యాపకులు వెంకటేశ్వరరావు, సురేష, రామారావు,శ్రీలక్ష్మి మదీనా, వీరభద్రరావు, శివప్రసాద్ బంగారు రాజు, మేరీ, సతీష్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారత్న లలితకళా నృత్య నికేతన్ 8వ వార్షికోత్సవం





**ఏలేశ్వరం విశ్వం వాయిస్ న్యూస్ :** ఏలేశ్వరం,శ్రీ సీతారత్న లలిత కళా నృత్య నికేతన్ 8వ వార్షికోత్సవం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం పట్టణంలో గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్విరామంగా నృత్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న ముళ్ళపడి విజయలక్ష్మి వేలాదిమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఆమె నిర్విరామకృషిని అభినందిస్తూ పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విజయలక్ష్మి కి గురుపూజ నిర్వహించి ఆమె ఆశీర్వాదంతో బృంద నృత్యం చేశారు. ఏ విధమైన సంగీత, సాహిత్య, నృత్య సొగసుల పరిమళాలు లేని మెట్ట ప్రాంతం ఏలేశ్వరంలో నృత్య రీతుల్లో పిల్లలకు మెళుకవలునేర్పి పట్టణానికి కొత్త శోభను తీసుకువచ్చిన ముళ్ళపూడి విజయలక్ష్మి కృషిని పలువురు ఆహ్వానితులు అభినందించారు. దూర ప్రాంతాల నుండి సాంస్కృతిక సంఘాలు, స్థానిక విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కళా సంఘాలు, మండలంలో పలు భక్తి సమాజ సంఘాలు, భారీ సంఖ్యలో మహిళా సంఘాలు శ్రీ లలిత కళ నృత్య నికేతన్ వార్షికోత్సవం తిలకించేందుకు తరలివచ్చారు. ముళ్ళపూడి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహింపబడిన ఈ కార్యక్రమంలో చిన్నారులు వివిధ నృత్య రీతులను ప్రదర్శించి, ఆహ్వానితులను ఆకట్టుకున్నారు. కనుల పండుగగా జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు భారీగా తరలి వచ్చి పిల్లలు చేసిన నృత్యాలకు మంత్రముగ్ధులయ్యారు.

### మండపేట రూరల్ ఎస్ఐగా

## సురేష్ కుమార్



**మండపేట రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**

మండపేట రూరల్ ఎస్ఐగా డి సురేష్‌కుమార్ బుదవారం భాద్యతలు చేపట్టారు.ఇక్కడ పని చేసిన చైతన్య మలికిపురం బదిలీ కాగా సురేష్ కుమార్ ముమ్మిడివరం నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో ఇప్పనపాడు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆయన విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యం గా పనిచేస్తానని చెప్పారు. స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు చేస్తానని తెలిపారు. పోలీస్ కానిస్టేబుళ్లు, హోమ్ గార్డులు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.

## జనసేన ప్రభంజనం

### క్రియాశీలక సభ్యులుగా 12,777 మంది నమోదు



**మండపేట రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:**

జులై 18 నుండి ఆగస్టు 5 వరకు జరిగిన నాలుగోవ విడత జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ మండపేట నియోజకవర్గ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం లీలాకృష్ణ మాట్లాడుతూ జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నియోజకవర్గంలో ప్రజలు నమోదు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి పెద్ద ఎత్తున సభ్యత్వాలు నమోదు అయ్యాయన్నారు. మండపేట నియోజకవర్గంలో మొత్తం 12,777 మంది సభ్యత్వం నమోదు చేసుకొని క్రియాశీలక సభ్యులుగా పార్టీలో చేరడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వారికి ఏ కష్టం వచ్చిన జనసేనపార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు నమోదు అవ్వడానికి కీలకపాత్ర పోషించి, శక్తి వంచన కృషి చేసిన క్రియా వాలంటీర్లు అందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటన జరిగితే 24 గంటల్లోపే తమ కార్యాలయం (9441857117) నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.



### ఐటీడీఏలో ట్రైబల్ హెల్త్
# సెల్ ఏర్పాటు
### పీఓ కావూరి చైతన్య

**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్**
చింతూరు డివిజన్ లోని ప్రజలు అత్యవసర అనారోగ్య సమస్యలు ఉన్నప్పుడు ఇబ్బందులు పడకుండా ఐటీడీఏ చింతూరు నందు ఏర్పాటు చేసిన ట్రైబల్ హెల్త్ సెల్ కు 08864-299936/ 9491645405/ 9491650820 అను టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫోన్ చేసి తగు సమాచారం, సహాయం పొందగలరని కావూరి చైతన్య, ప్రాజెక్టు అధికారి, చింతూరు వారు తెలియ చేసినారు. ఈ సెంటర్ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని, అత్యసర అనారోగ్య పరిస్థితులలో అనగా 108,ఐటీడిఏ అంబులెన్సులు కావాలన్న, ఇతర కాన్పులు, పాముకాటు, ఆక్సిడెంట్లు, తదితర అత్యవసర పరిస్థితులలో పై సెంటర్ సేవలు ఉపయోగించుకోవాలని తెలియ చేసినారు. 108 వాహనం కావలసిన వారు ముందుగా 108 టోల్ ఫ్రీ నంబర్ కీ కాల్ చేయాలి, వాహనం రావడం ఆలస్యమవుతాదని మీకు సమాధానం వస్తే ఈ హెల్త్ సెల్ కీ కాల్ చేసి ఐటీడీఏ అంబులెన్సు ని పొందవచ్చని తెలియ చేసినారు.

# స్తన్యంతోనే శిశువుల ఆరోగ్య జీవనం ధన్యం



- తల్లి ముర్రుపాలు నవజాత శిశువుకు తొలి టీకా
- చనుబాలు పోషణపై కరపత్రాల విడుదల
- శూన్యాన్ని పూరిద్దాం.. శిశువులు అందరికీ చనుబాలు
- వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు
- కత్తిపూడిలో సామూహిక సీమంతాలు
- 1 నుంచి జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలు
- శంఖవరం ఐసిడిఎస్ సిడిపీఓ దేవీరత్న పద్మావతి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**
తల్లి ముర్రుపాలు నవజాత శిశువుకు తొలి టీకాయని, స్తన్యంతోనే శిశువుల జీవనం ధన్యం అవుతుందని శంఖవరం ఐసిడిఎస్ సిడిపిఓ తేపర్తి దేవీరత్న పద్మావతి పేర్కొన్నారు. పిల్లలకు అమ్మ పాలను అందించేందుకు నేటి తల్లులు కొందరు వెనుకడుగు వేస్తున్నారు. ఫలితంగా పిల్లలు వివిధ రుగ్మతల బారిన పడుతున్నారు. అందువల్ల పుట్టిన తర్వాత గంట సమయం లోపున బిడ్డకు స్తన్యం ఇవ్వడం చాలా ప్రాముఖ్యమని ఆమె వెల్లడించారు. ఈ విషయమై అవగాహన కల్పించేందుకే ఆగస్టు 1 నుండి ఆగస్టు 7 వరకు 120 కి పైగా దేశాల్లో ప్రపంచ తల్లి పాల వారోత్సవం జరుపు కుంటారని ఆమె వివరించారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర కుటుంబ, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో విస్తృత ప్రచారం, అవగాహనా సదస్సులను నిర్వహిస్తున్నామని ఆమె వెల్లడించారు. శూన్యాన్ని పూరిద్దాం. జననం అయ్యిన వెంటనే శిశువులు అందరికీ తల్లి చనుబాలు అందిద్దాం నినాదం నేపథ్యంతో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రం శంఖవరంలోని ఐసిడిఎస్ పథకం తరఫున ఐసిడిఎస్ కత్తిపూడి సెక్టార్ సూపర్వైజర్ బి.వెంకటరజని ఆధ్వర్యంలో కత్తిపూడి కృష్ణుడి గుడి వీధిలోని అంగన్వాడీ కేంద్రం 1 లో తల్లి పాల వారోత్సవ ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు.

15 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాల వేడుకలను నిర్వహించారు. వీరందరికి పసుపు, కుంకుమ, గాజులు, చీర, జాకెట్టు, పూలు, పండ్లును, తీపి తినుబండారాలను కానుకలుగా సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, అంగన్వాడీ సిబ్బందినీ ఉద్దేశించి సిడిపిఓ. దేవీరత్న పద్మావతి ప్రసంగించారు. పిల్లల సక్రమమైన అభివృద్ధికి తల్లి పాలు చాలా అవసరం. తల్లి పాలు బిడ్డకు పోషకాహారాన్ని ఇవ్వడం మాత్రమే కాదు, తల్లీ బిడ్డల బాంధవ్యాన్ని పెంచుతుంది. అలాగే శిశువులకు మాంసకృత్తులు, కొవ్వులు, పిండి పదార్థాలు, ద్రవాలన్నీ తల్లి ముర్రుపాల ద్వారానే అందుతాయని, అందువల్లనే శిశు జననం అయిన మొదటి గంట లోపునే తల్లి చనుబాలను విధిగా అందివ్వాలని ప్రభుత్వమే చెబుతోందని ఆమె వివరించారు. మొదటి ఆరు నెలలు తల్లి పాలే బిడ్డకు అమృత ఆహారంగా ఉపయోగ పడతాయి. శిశువులకు 6 నెలలు వయసు నిండే వరకూ కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, అలాగే 2 ఏళ్ళ వయసు నిండే వరకు తల్లి పాలు ఇవ్వడాన్ని కొనసాగిస్తూనే అదనపు పోషక ఆహారాన్ని కూడా ఇవ్వటం అలవాటు చేయాలని వివరించారు.

బొప్పాయి, క్యారెట్, పాలకూర, సొరకాయ వంటివి పాలు పడేందుకు దోహదం చేస్తాయని, చనుబాలు శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మొదటి ఆరు నెలలు ప్రత్యేకంగా తల్లి పాలు ఇవ్వడం, అలా రెండేళ్ల వరకు తల్లి పాలను ఇవ్వడం కొనసాగించడంతో పాటు సురక్షితమైన పోషకాహారాన్ని పరిచయం చేయడంపై అవగాహన కల్పించడానికి తల్లులు, కుటుంబ సభ్యులతో కూడిన ప్రాంతాలు, సామాజిక జన ఆవాసాల స్థాయిలో ఈ తల్లి పాల వారోత్సవాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. గ్రామ పెద్దలు పాల్గొని గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించారు.



### నియోజకవర్గంలో జోరుగా
# బత్తుల దంపతులు పరామర్శలు
### బాధిత కుటుంబాలకు భరోసా

**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గంలోని కోరుకొండ రాజానగరం తదితర మండలాల్లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను బత్తుల దంపతులు జోరుగా పరామర్శించి బాసటగా నిలుస్తామని భరోసా కల్పించారు. బుధవారం కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామానికి చెందిన పాకలపాటి జానకిరామ్ ఇటీవల మృతి చెందగా నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం చేశారు. రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామానికి చెందిన ముప్పనపల్లి కృపమ్మ ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యుల పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు. చెక్క ద్వారాబంధం గ్రామానికి చెందిన బుసంశెట్టి వెంకన్న, విష్ణువర్ధన్, శ్రీనివాస్ కుటుంబాలను పరామర్శించి ఏ సమస్య ఉన్న తనకు తెలియజేయాలని బాధిత కుటుంబాల్లో భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### నిడిగట్ల జల్ జీవన్ మిషన్ పనులను
# పరిశీలించిన బత్తుల

**కోరుకొండ విశ్వంవాయస్ న్యూస్:** మండలంలోని నిడిగట్ల గ్రామస్తులకు త్వరలో జల్ జీవన్ మిషన్ ద్వారా పరిశుభ్రమైన తాగునీటి అందిస్తామని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. బుధవారం వెంకటలక్ష్మి నిడిగట్ల గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం కింద నిర్మిస్తున్న పైప్లైన్ పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిడిగట్ల గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన గోదావరి జలాలను అందించడానికి సుమారు 40 లక్ష రూపాయల నిధులతో 4,500 మీటర్ల మేర నూతన పైప్ లైన్ పనులు జరుగుతున్నాయని, వాటిని నాణ్యవంతంగా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి శివరాం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రతినిధులకు యర్రా
# ఆత్మీయ సత్కారాలు
### అన్ని రంగాల్లోను అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం : మంత్రి కందుల దుర్గేష్







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్‌న్యూస్ :**
తూర్పుగోదావరి జిల్లాను అన్ని రంగాల్లోను అభివృద్ధి చేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాజమహేంద్రవరంలోని హెూటల్ రివర్బేలో మంగళవారం రాత్రి జిల్లాలో కూటమి ప్రజాప్రతినిధులను టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సె క్రటరీ యర్రా వేణుగోపాలరాయుడు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. దీనికి మంత్రి దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బాలరామకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణలు అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారిని యర్రా వేణుగోపాలరాయుడు ఘనంగా సత్కరించారు. తొలుత వేణు మాట్లాడుతూ ఎంతో అనుభవంతో జిల్లాలో అభివృద్ధికి తనదైన ముద్ర వేసిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల, ఈ ప్రాంతంపై అవగాహన క లిగిన నేతగా మంత్రి దుర్గేష్, నూతన ఆలోచనలతో అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వంటి ఆలోచనపరులు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు చాణక్య నీతి, గన్ని కృష్ణలాంటి సీనియర్ కమి ట్మెంట్ నాయకులు కలిసి జిల్లాలో విద్యా, వైద్యం, ఉపాధి రం గాలను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ మీ ఉద్దేశానికి తగ్గట్టుగానే ఈ జిల్లాను అభివృద్ధి చేస్తామని చెప్పారు. చంద్రబాబువంటి విజనరీ కలిగిన నాయకుడి సారథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం తో తామంతా కష్టపడి పనిచేస్తామన్నారు.

రాష్ట్రాన్ని గాడిలో పెట్ట డానికి చంద్రబాబు పడుతున్న కష్టాన్ని అతి దగ్గరగా చూస్తున్నామన్నారు. మన జిల్లాలో ఎన్నో సహజ వనరులు ఉన్నాయన్నారు. 2027లో పుష్కరాలకు ముందస్తు ప్రణాళికతో అభివృద్ధి చేపడతా మన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలనూ ప్రగతి పథంలో తీసుకువెళ్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, బత్తుల బలరామకృష్ణలు మాట్లాడారు. జిల్లా అభివృద్ధితో శక్తివంచన లేకుండా తామంతా కృషి చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర ఇంచార్జి అనుశ్రీ సత్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, యనుముల రంగబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టీడీపీ శెట్టి బలిజ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరుకుర్తి రవియాదవ్, టీడీపీ నగర అధ్యక్షుడు రెడ్డిమణి, నూర్ బాషా సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ షేక్ సుభాన్, రామినీడి మురళీ పాల్గొన్నారు.





# బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా చేనేత దినోత్సవం



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ను పురస్కరించుకుని రాజమండ్రి రూరల్ మండలం కాతేరు గ్రామంలో ఉన్న చేనేత సొసైటీ నందు చేనేత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఓబీసీ మోర్చా తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత దినోత్సవ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్ , తెలుగుదేశం స్థానిక నాయకులు గంగిన హనుమంతరావు మరియు బీజేపీ, తెలుగుదేశం,జనసేన నాయకులు కాతేరు చేనేత సొసైటీ నందు పనిచేస్తున్న చేనేత కార్మికులకు చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాలెపు సత్యసాయిరామ్ మాట్లాడుతూ చేనేత రంగానికి గుర్తింపు నిస్తూ ప్రధాని నరేంద్రమోడీ 2015 ఆగస్టు 7 వ తేదీని జాతీయ చేనేత దినోత్సవం గా ప్రకటించారని ,ఆనాటి స్వాతంత్ర్య ఉద్యమం లో చేనేత రంగం కీలక పాత్ర పోషించినదని ,1905 ఆగస్టు 7వ తేదీన కోలకత్తా వేదిక గా జరిగిన చేనేత సమావేశంలో విదేశీ వస్తు బహిష్కరణ , స్వదేశీ వస్తు పునరుద్ధరణ నినాదంతో శాంతియుత స్వాతంత్ర్య ఉద్యమ పోరాటానికి నాంది పలికారు.



### రంగుల జీవన రాగాలు
# కవిత సంపుటి ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
కృతి శృతి సాహిత్య సంగీత సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సీతం పేట గ్రంధాలయం లో రంగుల జీవన రాగాలు కవిత సంపుటి సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు రాకా సంస్థ వ్యవస్థాపకులు జి వి. రమణ, పి. వి. ఎస్. కృష్ణారావు, బుడ్డిగ గోపాలాకృష్ణ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. లక్ష్మి ప్రసన్న అక్షర నేత్ర, కె.ఎస్.వి.పద్మలతలకు నృత్య సంగీత రత్న అవార్డులను ప్రధానం చేశారు. అనంతరం వారికి మెమెంటో అందజేసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి అన్నివిధాలా సహకరించిన సీతంపేట గ్రంధాలయ అధికారులు ఎం. వీరలింగం, డి. రాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### చేనేత కార్మికులను కేంద్ర, రాష్ట్ర
# ప్రభుత్వాలు ఆదుకోవాలి
### బూడిద శరత్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
న్యూఢిల్లీలో ఆంధ్ర భవనంలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బూడిద శరత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. చేనేత కార్మికులు పడ్డ కష్టాలను గమనించి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి సంవత్సరం 24000 రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలు ఇస్తూ చేనేత కార్మికులను ఆదుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇప్పటి ఉమ్మడి కూటమి ప్రభుత్వంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలపై జిఎస్టి లేకుండా చేస్తానని మాట ఇచ్చారు. ఆ మాట నిలబెట్టుకోవాలని చేనేత కార్మికులకు ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు. అదేవిధంగా ప్రధానమంత్రి మోడీ చేనేత మగ్గాలపై జిఎస్టి విధించడం జరిగిందని,దీనివల్ల కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మా చేనేత కార్మికుల ఇబ్బందులను గుర్తించి జిఎస్టిని రద్దు చేయవలసిందిగా కోరుచున్నాను. ఈ విషయంలో ప్రతిపక్షాలు కూడా సహకరించాలని అన్నారు.


### శుక్రవారం ఈ గ్రామాల్లో
# విద్యుత్ సరఫరా నిలిపివేత



**కోరుకొండ విశ్వంవాయిస్ న్యూస్ :** శుక్రవారం ఉదయం ఏడుగంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వార్షిక మరమ్మత్తులు భాగంగా ఈ క్రింది గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం కోరుకొండ సబ్ స్టేషన్ పరిధిలోని కోటికేశవరం, బురుగుపూడి 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలో బుచ్చెంపేట ఫీడర్ వార్షిక మరమత్తులలో భాగంగా విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నామన్నారు. కోరుకొండ మండలంలొని రాఘవపురం, కొటికేశవరం, బొల్లేదుపాలెం, బుచ్చెంపేట, జగన్నాధపురం, గ్రామములకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని శ్రీధర్ వర్మ తెలిపారు.

విశాఖపట్నంలో సూపర్డెంట్ ఇంజనీర్

## జి శ్యాంబాబు కలిసిన కాంట్రాక్టర్స్



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : రాజమండ్రి సూపర్డెంట్ ఇంజనీర్ గా పనిచేస్తూ నేడు సీ ఈ ప్రమోషన్ పై వైజాగ్ కార్పొరేట్ కీ బదిలీపై వెళ్లిన టి ఎస్ ఎన్ మూర్తి ని అలానే వైజాగ్ కార్పొరేట్ ఆఫీస్ లో జిఎం గా పనిచేస్తూ వైజాగ్ సూపర్డెంట్ ఇంజనీర్గా బదిలీపై వెళ్లిన జి శ్యాంబాబుని విశాఖ పట్నంలో వారి వారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిసి వారితో గత అనుభవాలను మాట్లా డుతూ మీరు ఇంకా ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని మా కాంట్రాక్టర్స్ పెద్దలు సయ్యద్ అబ్దుల్ అప్సర్ మరియు గారపాటి మురళి, పద్ధయ్య వారీతో ఆప్యాయంగా మాట్లాడ్డం జరిగింది. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమండ్రి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ సయ్యద్ అబ్దుల్ అప్సర్, గారపాటి మురళి, మామిడిసెట్టి పద్దయ్య, పాము చందు, పెనుముచ్చి సురేష్ పాల్గొన్నారు.

సీతానగరం గ్రామ సచివాలయ ఆవరణలో

## డాక్ చౌపల్ కార్యక్రమం



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్ర సచివాలయ ఆవరణలో డాట్ చాపల్ అనే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి వంద రోజుల్లో కనీసం ఐదువేల గ్రామాల్లో డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్ట్ ద్వారా ఈ డాగ్ చౌక్ అనే కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం పోస్టల్ డిపార్ట్మెంట్ వారిని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య భాగం ఏమనగా పోస్టల్ డిపార్ట్మెంట్ ప్రతి గడపకు చేరాలి అనే ఉద్దేశంతో రకరకాల స్కీములను ప్రజలకు వివరించి ఆ పథకంలో వారిని సభ్యులుగా అయ్యేటట్లు చూచి వారి ఆర్థిక భద్రత పెంచాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఈ నెలలో సీతానగరం గ్రామ సచివాలయ ఆవరణలో జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ వి రాజేష్, అసిస్టెంట్ సూపరింటెం డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ విజయకుమార్, సబ్ పోస్ట్ మాస్టర్ సీతానగరం సబ్ పోస్ట్ ఆఫీస్ సత్యనారాయణ మూర్తి, పంచాయతీ కార్యదర్శి జిడిఎస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# చేనేత సమస్యలను పరిష్కరణకు కృషి చేస్తా

## రాజమండ్రి నగర శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని జాంపేట శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి కళ్యాణమండపంలో వీవర్స్ యునైటెడ్ రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో నగర గౌరవ కాలెపు సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. నగర కార్యదర్శి పుచ్చల రామకృష్ణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాజమండ్రి నగర శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు హాజరై సెంటర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వపరంగా చేనేత రంగానికి అండగా నిలిచి నేతన్నలకు భరోసా ఇచ్చుటకు సమగ్ర చేనేత విధానం తీసుకొచ్చి సబ్సిడీ లు పునరుద్ధరించి చేనేత కుటుంబాలను చేనేత రంగాన్ని ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేసారు. చేనేత రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మన జయకుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు జాతీయ చేనేత దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. జామిశెట్టి గాంధీ మాట్లాడుతూ వీవర్స్ అందరూ ఐకమత్యంగా ఉండాలని కోరారు. కేకే సంజీవరావు మాట్లాడుతూ ప్రభుత్వ బైలా ప్రకారం పదకొండు రకాల చేనేతలను పవర్ లూమ్స్ ను నియంత్రించి చేనేత కార్మికులే నేసేలా చర్యలు తీసుకోవాలని, నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి చేనేత ను ఆదుకోవాలని కోరారు. చిందం రాధాకిషన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో చేనేత వస్త్రాలు వాడకం వల్ల చేనేత కు ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. పుచ్చల రామకృష్ణ మాట్లాడుతూ చేనేత కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందించాలని కోరారు. వాసా శ్రీనివాసరావు, ఐశెట్టి వీర వెంకటరమణ, ద్వారా పార్వతి సుందరి, చింతా చలపతి, బీరా శ్యామలరావు, పడాల సూర్య కోటేశ్వరరావు, బళ్ళా శ్రీనివాసరావు, అల్లక సాంబ, అచ్చుల రవికుమార్, నీలం వెంకట సత్యనారాయణ, మీసాల మోహనరావు, గుడిమెట్ల శ్యామ్, బత్తుల ఈశ్వరరావు, కాలెపు గణేష్, పూర్ణిమ ప్రసాద్, శేశెట్టి పద్మారమణ, గంగా రత్నం, పంపన మోహిని, చప్పటి సత్యనారాయణ, అల్లంకి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఈబీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్

# జిల్లా నూతన కార్యవర్గం

## అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేయాలని యూనియన్ నేతలు కిరణ్, సుధాకర్ పిలుపు



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్: ఏపీఎస్ఈబీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం ఏపీ ఈపిడిసిఎల్ కంపెనీ యూనియన్ అధ్యక్షులు ఎం.నిర్మలమూర్తి అధ్యక్షతన స్థానిక ఇంజనీరింగ్ గెస్ట్ హౌస్ లో ఇటీవల జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వి. కిరణ్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సమావేశానికి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బాబురావు, ఈపిడిసిఎల్ కంపెనీ ఐదు జిల్లా ల వర్కింగ్ ప్రెసిడెంట్ జి. జె.సుధాకర్, కంపెనీ అసిస్టెంట్ సెక్రటరీ ఎం.నిరంజన్ బాబు అతిథులుగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా వై. సత్యన్నారాయణ, జిల్లా అధ్యక్షులుగా వి.కాంతారావు, జిల్లా కార్యదర్శిగా జి. రాజేంద్రప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పి. సతీష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా జి. రమేష్, జిల్లా ముఖ్య సలహాదారుగా వి.డి. సర్వేశ్వర్రావు, జిల్లా సలహాదారులుగా కె.మోహన్ రావు, డి. రామకృష్ణలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏవి కిరణ్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శం గా తీసుకుని, ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, మన సంఘాన్ని బలోపేతం చేసి, సభ్యుల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు. జిజె సుధాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకుని నూతన కార్యవర్గం పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, తద్వారా సంఘాన్ని బలోపేతం చేయాలని అయన సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలో ఉన్న తొమ్మిది డివిజన్ ల నుండి నాయకులు, అసోసియేషన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



త్రాగునీటి ట్యాప్స్ పల్స్

# సర్వే చేయాలి

## ఎంపిడిఓ కృష్ణ మోహన్

అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ : అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో త్రాగునీటి కుళాయిల పల్స్ సర్వే పై ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌కు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నాలుగు రోజుల లో గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక యాప్‌లో ఆ ఇంటి యజమాని పేరు, ఆ ఇంటికి వినియోగం లో ఉన్న త్రాగునీటి కుళాయి కనెక్షన్ ఉన్నదీ లేనిదీ నమోదు చేయాలని ఆదేశిం చారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ స్వామి మాట్లాడుతూ వివరాలు నమోదులో సందేహాలు, సాంకేతిక సమస్యలు ఉంటే తెలియ చేయాలని జాప్యం లేకుండా సర్వే 4 రోజు లో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ఏ ఈ స్వామి ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



మండల ప్రజా పరిషత్ ఎం.ఓ గా

# ఎండి ఇమ్రాన్



గుడ్లవల్లేరు : స్థానిక మండల ప్రజా పరిషత్ ఎం.ఓ గా ఎండి ఇమ్రాన్ బాధ్యతలు చేపట్టారు. ఏ కొండూరు మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తుండగా ప్రమోషన్ లో భాగంగా గుడ్లవల్లేరు మండల పరిషత్ కార్యాలయం ఎఓ గా విధులు చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ విధి, విధానాలను సక్రమంగా నిర్వహించేలా కృషి చేస్తానని తెలి పారు. ఆయనకు ఎంపీడీవో డి కలష్ణవేణి, పంచాయతీ కార్య దర్శులు ఏజేయల్ నరసింహారావు, సిహెచ్ ఉమామహేశ్వర రావు, ఎస్ రమేష్, ఎలీషా రావు, గోవర్ధన్ రావు, కోటేశ్వరరావు, విజరు మండల పరిషత్ సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ స్వాగతం పలికారు.

రాష్ట్రంలో తప్పనిసరిగా

# కులగణన జరగాలి

మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

బీసీలు అన్ని విధాలా పురోగతి సాధించాలి

బిపి మండల్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో బోడె రామచంద్ర యాదవ్




రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : బీసీలు విద్య, వైద్య, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలతో పాటు అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కచ్చితంగా కులగణను చేపట్టాల్సిన అవసరం ఉందని భారతీయ చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆయన రాజమహేంద్రవరం లో పర్యటించి బిసి ప్రముఖులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని జాతీయ రహదారి వద్ద ఏర్పాటుచేసిన బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అయిన బిపి మండల్ విగ్రహాన్ని బీసీ ప్రముఖులు అంకం గోపి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి అత్తిలి రాజు తదితరులతో కలిసి బోడె రామచంద్ర యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత దేశంలో 52 శాతం పైగా ఉన్న బీసీలు అన్ని విధాల వెనుకబాటుతనానికి గురవుతున్న నేపథ్యంలో బి.పి మండల్ తన కమిషన్ ద్వారా 40 అంశాలపై అధ్యయనం చేసి కేంద్రానికి అప్పట్లో నివేదిక అందించారన్నారు. అయితే ఆయన ప్రతిపాదించిన అంశాలలో విద్య, ఉద్యోగాల్లో 27% మాత్రమే రిజర్వేషన్ ను కేంద్రం అమలు చేసిందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రిజర్వేషన్ అమలైన 1990 ఆగస్టు 7 నుంచి ప్రతి ఏటా బీపీ మండల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. బీసీలు అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలంటే మండల్ కమిషన్ ప్రతిపాదించిన ఆ రెండు అంశాలే కాకుండా..అమలు చేయకుండా పక్కన పెట్టిన మిగిలిన అంశాలను కూడా ప్రభుత్వం అమలు చేసే బాధ్యతను తీసుకోవాలన్నారు. బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే తప్పనిసరిగా కుల గణన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరగాలన్నారు. ఈ నినాదం దేశవ్యాప్తంగా బీసీల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్ అని .. అయితే ప్రభుత్వాలు దీనిపై స్పందించేందుకు ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దీనిని అమలు చేస్తానని చెప్పి ..అన్ని హామీల మాదిరిగానే ఈ అంశాన్ని పక్కనపెట్టి బీసీ జాతిని మోసగించిందని ఆయన మండిపడ్డారు. బీసీల సర్వతో ముఖాభివృద్ధికి మూలమైన కుల గణన విషయంలో కూటమి ప్రభుత్వం ద్వారా చంద్రబాబు అయినా బీసీల కల నెరవేర్చాలని రామచంద్ర యాదవ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. బీసీల ప్రధాన డిమాండ్ అయిన కుల గణన తో పాటు మండల్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులను కచ్చితంగా అమలు చేయాలంటూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి అన్ని వర్గాలలో చైతన్యం తీసుకొస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో మండల్ కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేసే వరకు భారత చైతన్య యువజన పార్టీ అవిశ్రాంతంగా పోరాటాలు సాగిస్తుందని.. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని రామచంద్రయాదవ్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బీసీవై నాయకురాలు చందక అనుష, పి.రమేష్, సాంబశివరావు, సి.శ్రను మరియు బీసీ ,ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం ఫ్రీ సీట్లు కేటాయింపు జీవోను అమలు చేయని

# శ్రీ గౌతమి విద్యాసంస్థపై చర్య తీసుకోవాలి

ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయకుండా ప్రైవేట్ స్కూల్స్ నిర్లక్ష్యం

స్కూల్స్ యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

డివై ఈవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం నాయకులు



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం ఫ్రీ సీట్లు కేటాయింపు జీవో ను అమలు చేయని శ్రీ గౌతమి, విద్యా భవన్ సంస్థలపై చర్య తీసుకోవాలని ఉచిత విద్య విదార్థుల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షులు కొమ్ము సత్తిబాబు డిమాండ్ చేశారు. బుధవారం రాజమండ్రి కోటగుమ్మం సెంటర్లో ఉన్న డివై ఈవో విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత విద్య విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం అధ్యక్షులు కొమ్ము సత్తిబాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత విద్య అందించేందుకు ప్రభుత్వం తీసుకు వచ్చిన ఆర్ టి ఈ 12 ( 1 )సీ 2024-25 జీవోను అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ జీవో ప్రకారం ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలని అయితే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఈ జీవోను తుంగలో తొక్కి పేద విద్యార్థులతో ఫీజులు కట్టించుకుంటుందని తెలిపారు. జీవోను కచ్చితంగా అమలు చేయాలని కోరుతూ గతంలో కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించామని దీనిపై స్పందించిన కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు జీవో కచ్చితంగా అమలు చేయాలని కోరుతూ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అయినప్పటికీ రాజమహేంద్రవరంలో శ్రీ గౌతమి విద్యాసంస్థ తోపాటు భారతీయ విద్యా భవన్ విద్యా సంస్థలు జీవోలు అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీ గౌతమి స్కూల్ కు 34 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించినట్లు తెలిపారు. అయితే ఆ స్కూల్ యాజమాన్యం కేవలం 6 సీట్లు మాత్రమే ఇచ్చి మిగిలిన విద్యార్థులకు సీట్లు కేటాయించలేదని, కనీసం విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు. భారతీ విద్యా భవన్ స్కూల్ యాజమాన్యం కూడా విద్యార్థులకు సీట్లు కేటాయించకుండా ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయడం లేదని అన్నారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా డివై ఈవో నారాయణ, డి ఐ దిలీప్ కుమార్, సర్వ శిక్ష అభియాన్ ఈ పి సి ఎస్ సుభాషినిలతో ముగ్గురు సభ్యుల కమిటీ వేసి విచారణ జరపాలని ఆదేశించారని తెలిపారు. కలెక్టర్ వేసిన కమిటీ సభ్యులు స్కూల్స్ కు వెళ్లి విచారణ జరపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ టి ఈ 12 ( 1 )సీ 2024-25 జీవోను అమలు చేయని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**బ్యాంకులో అప్పు ఉందని సీటు కేటాయించలేదు :** తనకు బ్యాంకులో అప్పు ఉంది అని శ్రీ గౌతమి విద్యా సంస్థ తన కుమారుడికి సీటు కేటాయించలేదని ఉచిత విద్య విదార్థుల తల్లిదండ్రుల సంఘం సభ్యుడు శివ కృష్ణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడికి ప్రభుత్వం మే 10వ తేదీన లాటరీ ద్వారా ఫ్రీ సీటు కేటాయించారని తెలిపారు. స్కూల్ యాజమాన్యం తనకు కరెంట్



బిల్లు ఎక్కువ వస్తుందని, పాన్ కార్డు ఉందని లోను తీసుకున్నావంటూ ఫ్రీ సీటు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలల కాలంగా అధికారులు స్కూల్ యాజ మాన్యం చుట్టూ తిరిగినప్పటికీ నాపై కనికరిం చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా తన కుమారుడిని స్కూల్లో జాయిన్ చేసుకోవాలని వేడుకున్నారు. నెల రోజులుగా స్కూల్ యాజమాన్యం చుట్టూ తిరుగుతున్నామని గౌతమి స్కూల్ విద్యాసంస్థల బాధితురాలు షేక్ హసీనా బేగం ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడికి ఫ్రీ సీటు కేటాయించారని స్కూల్ యాజమాన్యం చుట్టూ అధికారి చుట్టూ తిరుగుతున్నప్పటికీ స్కూల్లో జాయిన్ చేసుకోలేదని అన్నారు. జూన్ 7వ తేదీన గడువు ముగిసిపోయింది అంటూ విద్యాసంస్థ యాజమాన్యం తెలిపారని అన్నారు. ఫ్రీ సీటు కేటాయించకపోవడంతో తన కుమారుడి భవిష్యత్తు అగమ్య గోచరంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ములగాడ బాబ్జి, నేకూరి రవి కుమార్, మూగంటి శివ,రవి తదితరులు పాల్గొన్నారు.



### దేశంలో ఎల్ఐసి డివిజన్‌లలో మచిలీపట్నం
# డివిజన్ అగ్రస్థానం
**మచిలీపట్నం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్**

**మచిలీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలో ఉన్న 113 ఎల్ఐసి డివిజన్‌లలో మచిలీపట్నం డివిజన్ అగ్రస్థానంలో ఉందని ఎల్ఐసి మచిలీపట్నం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ డా.సుధాకర్ బాబు తెలిపారు. చల్లపల్లిలోని పోలీస్ స్టేషన్ బజార్లో నూతనంగా ప్రారంభించిన ఎల్ఐసి అసోసియేట్ (లికా ) కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ నూతనంగా యువ టర్మ్, యువ క్రెడిట్ లైఫ్ పేరుతో రెండు నూతన ప్లాన్ లను ఆవిష్కరించిందని తెలిపారు. 18 నుంచి 45 వయసున్న వారికి ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఎల్ఐసి లో 0-75 వయసు వరకు అనేక రకాల ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భారతదేశంలోని అనేక ప్రభుత్వ రంగ సంస్థల్లో అతి పెద్ద సంస్థగా ఎల్ఐసి గుర్తింపు తెచ్చుకుందని పేర్కొన్నారు. దేశ అభివఅద్ధి కోసం ఎంతగానో పాటుపడుతున్న ఎల్ఐసి సంస్థ 27 లక్షల కోట్లకు పైగా దేశ సేవ కోసం ఖర్చు చేసిందని పేర్కొన్నారు. గత సంవత్సరం అనేక రకాల సేవల కోసం 1350 కోట్లు ఖర్చు చేసిందన్నారు. గత ఏడాది 116 కోట్లు క్లెయిమ్స్ రూపంలో చెల్లించినట్లు పేర్కొన్నారు. 1956లో ప్రారంభమైన మచిలీపట్నం డివిజన్ దిన దిన అభివఅద్ధి చెందుతూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు. ఎల్ఐసి ఖాతాదారులకు చల్లపల్లిలో ఎల్ఐసి అసోసియేట్ కార్యాలయం అందుబాటులో ఉంటుందని ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి అవనిగడ్డ బ్రాంచ్ మేనేజర్ ఆకుల హరిప్రసాద్, ఏబీఎం రామయ్య, ఎస్ జి ఏ భాష పాల్గొన్నారు.

### పుట్టిన వెంటనే బిడ్డకు
# ముర్రిపాలు పట్టించాలి
**గుడివాడ ఐసిడిఎస్ సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్**



**గుడ్లవల్లేరు :** పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రిపాలు పట్టించాలని గుడివాడ ఐసిడిఎస్ సిడిపిఓ విజయ ఫ్లోరెన్స్ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల లో భాగంగా బుధవారం ఐసిడిఎస్ గుడివాడ ప్రాజెక్ట్ , దోకిపర్రు సెక్టర్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం వద్ద గర్భవతులకు, తల్లులకు తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల వల్ల బిడ్డకు కలిగే ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి జ్యోతి, సూపర్వైజర్ వాణి, ఏఎన్ఎం ఉషారాణి, ఆశా వర్కర్లు ఎం రాణి కుమారి, దేవి దుర్గ, అంగన్వాడీ కార్యకర్తలు పి జాకీరాణి,పి జ్యోతిలక్ష్మి, డి అనురాధ, భ్రమ రాంబ, నాగమణి, ఏసు మణి, మాకాలమ్మ విజయలక్ష్మి, గర్భవతులు తల్లులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ విధానాలతో
# ఉపాధి పనులకు గండి
**ఉపాధి చూపి, కూలీ డబ్బులు ఇవ్వాలని కూలీల ఆవేదన**



**బుట్టాయగూడెం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ఆర్థిక సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానాలతో కూలీలకు ఉపాధి హామీ పనులు దూరమయ్యాయి. ఉపాధి హామీ పనులను భారీగా తగ్గించిన కేంద్రం వేల సంఖ్యలో కూలీల కుటుంబాల కడుపు కొడుతుంది. ఎన్నో కుటుంబాలను ఉపాధి హామీ పనులకు దూరం చేసింది. రోజువారీ కూలీ డబ్బులు అందక పలువురు కూలీలు ఉపవాసం ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గత మూడు నెలలుగా కూలీ డబ్బులు అందలేదు. ఇప్పటికైనా కూలీ డబ్బులు అందించి, ఉపాధి పనులు చూపాలని ఐటిడిఎ కోట రామచంద్రపురం, ఎర్రయిగూడెం గ్రామస్తులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

### పనుల నాణ్యతలో విధిగా ప్రమాణాలు పాటిస్తూ
# వేగవంతంగా పూర్తి చేయాలి



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రభుత్వం అప్పగించిన పనులను నాణ్యత ప్రమాణాలు విధిగా పాటిస్తూ వేగవంతంగా నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కాంట్రాక్టర్లకు సూచించారు.బుధవారం పంచాయతీ రాజ్, జలవనరుల శాఖలు, గ్రామీణ నీటి సరఫరా(ఆర్డబ్ల్యూఎస్) విభాగంలలో చేపట్టిన వివిధ రకాల పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లు, సంబంధిత శాఖల ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు, మీకోసం సమావేశ మందిరం, జడ్పీ మీటింగ్ హాలులలో వేరువేరుగా సమావేశాలు నిర్వహించి పనుల పురోగతిపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ లాడ్స్, డి ఎం ఎఫ్, సి ఎస్ ఆర్, పి ఎం జి ఎస్ వై తదితర ప్రభుత్వ నిధులతో మంజూరై చేపట్టిన పనులను తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలన్నారు. నిధుల కొరత లేదని పూర్తి చేసిన పనులకు ఎప్పటికప్పుడు సకాలంలోనే చెల్లింపులు చేస్తామన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖల ఇంజనీర్లు పనులు పూర్తికాగానే ఎలాంటి ఆలస్యం చేయకుండా పనుల రికార్డింగ్, చెక్కు మెజర్మెంట్, బిల్లు పాస్ ఆర్డర్, అప్లోడ్ వెంట వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే తన దఅష్టికి తీసుకొని రావాలని సూచిస్తూ అటువంటి వాటిని ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు.ఏదైనా సమస్య ఉన్నా లేదా ఇంజనీర్లు సరిగా స్పందించకపోయినా గాని, బిల్లు సకాలంలో చెల్లింపు కాకపోయినా గాని తన దఅష్టికి తీసుకొని వస్తే వెంటనే వారి సమస్యను పరిష్కరించేందుకు కఅషి చేస్తానన్నారు.తన వద్ద ఎప్పుడు రిమోట్ హేమర్ ఉంటుందని దాంతో స్తంభాల పటిష్టతను గమనించడం జరుగుతుందన్నారు.బిల్లులు చెల్లింపు కాలేదని ఇంజనీర్లు వారి చుట్టూ కాంట్రాక్టర్లను తిప్పుకోరాదని హితవుపలికారు. సాగునీటి కాలువలు, మురికి కాలువలు నిర్మాణంలో కొందరు కాంట్రాక్టర్లు 40 శాతం తక్కువకు టెండర్లు వేస్తున్నారని ఆ విధంగా వేయమని ఎవరు చెప్పడం లేదన్నారు. దీనిని బట్టి పరిశీలిస్తే ఎస్ఎస్ఆర్ ధరలు ఎక్కువ ఉన్నాయా అని అనిపిస్తుందన్నారు.ఆ విధంగా తక్కువకు టెండర్లు వేసి కొన్ని పనులు చేసి గిట్టుబాటు కావడం లేదని ఆ తదుపరి పనులు చేయలేమని ఆపేస్తే చాలా తీవ్రంగా పరిగణిస్తామని, టెండర్లు వేసినప్పుడు పోటీపడి గ్రూపులు ఏర్పడి తర్వాత చేయలేమని ఎవరైనా కాంట్రాక్టర్లు చెబితే అటువంటి వారి నుండి పూర్తి మొత్తం వసూలు చేస్తామని హెచ్చరించారు.అక్టోబర్ నెలలో వర్షాలు వచ్చి డ్రైనేజీలు నీరు నిండిపోయి పనులు ముందుకు సాగలేవన్నారు.అందువలన అప్పగించిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు ముందుకు రావాలన్నారు.ఈ సమావేశాలలో జిల్లా పోలీసు అధికారి ఆర్. గంగాధర్ రావు, పంచాయతీరాజ్ ఎస్ ఈ విజరు కుమారి, ఈ ఈలు శ్రీనివాసరావు, రమణరావు, డ్రైనేజీ ఈ ఈ విజయలక్ష్మి, సిపిఓ గణేష్, పంచాయతీరాజ్, జలవనరులు, ఆర్డబ్ల్యూఎస్ శాఖల డి ఈ లు, ఏ ఈ లు, పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

### స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి
# క్రీడాభివృద్ధికి కృషి చేయాలి

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** స్పోర్ట్స్ క్యాలెండర్ రూపొందించి అమలు చేయడం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించి, క్రీడాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించి క్రీడల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానికంగా స్టేడియం నిర్మాణ పనులు వేగవంతం చేసి, క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్టేడియం వద్ద షాపులు నిర్మించి జిల్లా క్రీడాధికార సంస్థకు ఆదాయ వనరులు లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడ క్యాలెండర్ రూపొందించి అమలు చేయాలన్నారు.డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీని ఆర్థికంగా పటిష్టం చేసేందుకు పంచాయతీల ద్వారా పన్నుల వసూళ్లలో 3 శాతం స్పోర్ట్స్ సెస్ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఖాతాకు జమ చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని డిపిఓ ను కలెక్టర్ ఆదేశించారు.కమిటీ వైస్ చైర్మన్, జిల్లా ఎస్పి ఆర్. గంగాధర్ రావు మాట్లాడుతూ క్రీడలను



ప్రోత్సహించేందుకు శాఖ పరంగా తమ వంతు సహకారం అందిస్తామని, క్రీడారంగంలో కృష్ణాజిల్లా అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తామన్నారు.తొలుత సమావేశంలో కమిటీ సభ్య- కన్వీనర్, జిల్లా క్రీడల అభివఅద్ధి అధికారి కే. ఝాన్సీ లక్ష్మి అజెండా అంశాలు వివరించారు. ఇండోర్ స్టేడియం వద్ద ప్రహరీ నిర్మాంచవలసిన అవసరం ఉందని కమిటీ దఅష్టికి తీసుకొచ్చారు.కమిటీ సభ్యులు డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ జి గీతా బాయి, డిపిఓ ఎస్ వి నాగేశ్వర నాయక్ , జిల్లాకు చెందిన క్రీడాకారులు ఎస్. కిషోర్ కుమార్, ఎన్. గాయత్రి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కే. వెంకట్రావు పాల్గొన్నారు.

# జలాశయాలకు నీళ్లకళ




**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** కృష్ణా తీర ప్రాంతానికి వరద పోటు కొనసాగుతోంది. పులిచింతల ఎగువ, దిగువన భారీగా వరద ప్రవాహం వస్తోంది. దీంతో తీర ప్రాంత మండలాల్లో అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజితో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో కాల్వలన్నీ జలకళను సంతరించుకున్నాయి. సాగర్ జలాశయం నుంచి భారీగా వరద నీరు వస్తుండటంతో పులిచింతల జలాశయంకు రాత్రి 10 గంటలకు వరద ప్రవాహం మరింత పెరిగింది. పులిచింతల జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా రాత్రి 10 గంటలకు 36.28 టీఎంసీలకు చేరింది. 2.67 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా దిగువకు 2.92 లక్షల క్యూసెక్కులనుదిగువకు విడుదల చేస్తున్నారు. మరో 9 టీఎంసీలు చేరితో పులిచింతల పూర్తిగా నిండిపోతుందని అధికారులు తెలిపారు. సాగర్ నుంచి భారీగా వరద వస్తుండటం, ఈ నీరంతా పులిచింతల ద్వారా దిగువకు వస్తుండటంతో ప్రకాశం బ్యారేజికి ఉన్న 70 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి 1.50 లక్షల క్యూసెక్కులు నీరు వస్తుండగా ఇదే స్థాయిలో దిగువకు విడుదల చేస్తున్నారు. కాల్వలకు 13 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణమ్మ పరవళ్లను సిఎం చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం కొద్దిసేపు వీక్షించి పరవశించారు. నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా నీటి ప్రవాహం వస్తుండటంతో బుధవారం 22 గేట్లు ఎత్తి 3.17 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 3.40 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. శ్రీశైలం నుంచి 4.02లక్షల క్యూసెక్కులు నీటిని దిగువకు విడుదల చేస్తుండగా సాగర్ జలాశయానికి 3.40 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585 అడుగుల మేరకు నీటి నిల్వ ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలుగా కాగా ప్రస్తుత నీటి నిల్వ 295 టీఎంసిల నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు. మరో 17 టీఎంసీలు నీరు చేరితో సాగర్ జలాశయం పొంగిపొర్లుతుంది. నాగార్జున సాగర్ పరిధిలోని కుడి, ఎడమ కాల్వలకు సగటున 15 వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో అటు సాగర్ కాల్వలు, ఇటు పశ్చిమ డెల్టాలోని కాల్వలకు నీరు సమృద్ధి వెళ్తోంది. దీంతో ప్రస్తుతం ఉమ్మడి జిల్లా అంతటా సాగునీటి ఎద్దడి తొలగిపోయింది. మరోవైపు రెండ్రోజులుగా వర్షాలు కొనసాగుతున్నాయి. గుంటూరు జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి%ా% చేబ్రోలు 93.8 మిల్లీ మీటర్లు, తాడేపల్లి 72.6, ఫిరంగిపురం 70.2, తాడికొండ 66.2, గుంటూరు ఈస్టు 62.2, తుళ్లూరు 60.8, మంగళగిరి 60, వట్టిచెరకూరు 58.2, పెదకాకాని 51.2, గుంటూరు పశ్చిమ 48, దుగ్గిరాల 45.8, కాకుమాను 45.6, తెనాలి 43.4, పెదనందిపాడు 44.8, మేడికొండూరు 28, పత్తిపాడు 27.2, కొల్లిపర 20.8, పొన్నూరు 13.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. పల్నాడు జిల్లాలోని వివిధ మండలాల్లో కూడా భారీ వర్షం కురిసింది.సగటున 31 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా సత్తెనపల్లిలో 72 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. వెల్దుర్తి 66.2, మాచర్ల 58.2, బొల్లాపల్లి 51.2, అమరావతి 50.4, రాజుపాలెం 45.8, దుర్గి 41.2, బెల్లంకొండ 41, శావల్యాపురం 37.8, రొంపిచర్ల 36, నర్సరావుపేట 36, అచ్చంపేట 33.6, ఈపూరు 32.4,గురజాల 31.8, వినుకొండ 30.2, దాచేపల్లి 30.2, పెదకూరపాడు 30,కారంపూడి 29.4, నూజెండ్ల 28.6, రెంటచింతల 28.4, పిడుగురాళ్ల 27, చిలకలూరిపేట 27, క్రోసూరు 25.4, నాదెండ్ల 20 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.



### చేనేతతో ముడిపడిన
# మంగళగిరి

**మంగళగిరి, విశ్వంవాయిస్ న్యూస్ :** నేతన్నల ఆర్థికాభివృద్ధి, సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ రుణాల మంజూరుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్య , కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. స్థానిక శ్రీ మార్కండేయ పద్మశాలీయ కళ్యాణ మండపంలో 10వ జాతీయ చేనేత దినోత్సవంలో బుధవారం హాజరైన ఆయన చినకాకాని ఎన్నారై జంక్షన్‌లో నేతన్న విగ్రహానికి, నాంచారమ్మ చెరువు వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన సభలో మాట్లాడుతూ మంగళగిరి ఆర్థికాభివృద్ధి చేనేత రంగంతో ముడిపడి ఉందని అన్నారు. ముద్రా రుణాలు , బ్యాంకుల ద్వారా రూ.కోటి 7 లక్షలను నేతన్నల కుటుంబాలకు అందిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో సహకార రంగాన్ని నిర్వీర్యం చేశారన్నారు. నాలుగున్నర లక్షల మంది నేతన్నలు చేనేత రంగం మీద ఆధారపడి జీవిస్తుంటే కేవలం 26 వేల మందికే లబ్ధి కల్పించారని విమర్శించారు. తన నియోజకవర్గమైన ధర్మవరంలో 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పారు. వీటిని నివారించి ప్రజల్లో చేనేత వస్త్రాల పట్ల ఆదరణ కలిగేలా ప్రభుత్వం అండగా నిలిస్తుందన్నారు. 50 ఏళ్లు పైబడిన వారికి పెన్షన్లు ఇస్తున్నామని, ఆరోగ్య భద్రత మీదా సురక్షిత బీమా యోజన, మహాత్మా గాంధీ బీమా పథకాలను వర్తింప చేస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ చేనేత రంగానికి పూర్వ వైభవం తెచ్చేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. మంగళగిరి నియోజకవర్గ చేనేతల సంక్షేమానికి మంత్రి నారా లోకేష్ తన సొంత నిధులతో 27 రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరికి నూతన సాంకేతిక నైపుణ్యాలను పరిచయం చేసి చేనేతల ఆదాయం పెంచినట్లు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో వందలాది మంది మహిళలకు అధునాతన రాట్నాలు, మగ్గాలు ఉచితంగా అందించడంతో పాటు చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ బ్రాండింగ్ తెచ్చారన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ఆగస్టు 1905లో కలకత్తాలోని టౌన్ హాల్ లో మొదటిసారి స్వదేశీ ఉద్యమానికి నాంది పలికారన్నారు. అదే స్ఫూర్తితో 110 ఏళ్ల తర్వాత 7 ఆగస్టు 2015న చెన్నైలో మొదటి జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. దేశంలో వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్నది చేనేత రంగమేనని చెప్పారు. జిల్లాలో 4600 మంది చేనేతలకు ఎన్టీఆర్ భరోసా ద్వారా పింఛన్లు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను సన్మానించి సబ్సిడీతో కూడిన బ్యాంక్ రుణాల చెక్కులను అందించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ , ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జవహర్, ఎల్‌డియం మహిపాల్ రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జి.ధనుంజయరావు, ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ప్రకాశం బ్యారేజీ వద్ద
# కృష్ణమ్మ పరవళ్లు



**తాడేపల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :** నాగార్జున సాగర్, పులిచింతల నుండి నీరు విడుదల కావడంతో ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. బ్యారేజీకినీరు భారీగా చేరడంతో బ్యారేజీకి ఉన్న 70 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు బ్యారేజీ ఎఇ దినేష్ తెలిపారు. పై నుండి బ్యారేజీ వద్దకు లక్షా 20 వేల క్యూసెక్కుల వరదనీరు వస్తుండగా సముద్రంలోకి లక్షా 16 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా, తూర్పు డెల్టా, ఏలూరు, బందరు, రైవిస్ కాల్వల ద్వారా మరో 14700 క్యూసెక్కులను విడుదల చేస్తున్న ఇరిగేషన్ అధికారులు ప్రకటించారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇరిగేషన్ అధికారులతోపాటు విపత్తుల నిర్వహణ శాఖ, తాడేపల్లి తహశీల్దార్ బుధవారం ప్రకటనలు జారీ చేశారు. గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఆదేశిం చారు. కాల్వకట్టలు బలహీనంగా ఉన్నచోట పరిశీలించి వెంటనే నివేదించాలని చెప్పారు. బ్యారేజీ వద్దకు వరదనీరు పెద్దఎత్తున పోటెత్తుతుండడంతో విజయవాడ నగరంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి సందర్శకులు భారీగా తరలివచ్చి కృష్ణమ్మ పరవళ్లను చూసి పరవసించి పోతున్నారు. సిఎం చంద్రబాబు విజయవాడ నుండి తాడేపల్లిలోని తన నివాసారికి వెళ్తూ బ్యారేజీ మీద తన కాన్వారును ఆపి కృష్ణమ్మ పరవళ్లను చూశారు. ప్రజాశక్తి %-% విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుంచి బుధవారం 18 క్రస్ట్ గేట్ల ద్వారా కృష్ణమ్మ పరవళు తొక్కుతోంది. ఎగువన గల శ్రీశైలం జలాశయం నుండి 10 క్రస్ట్ గేట్లు 12 అడుగులు ఎత్తి దిగువకు 3,09,809 క్యూసెక్కుల నీటిని స్పిలేవేమీదుగా 64,760 క్యూసెక్కులు కుడి, ఎడమ విద్యుదుత్పాదన కేంద్రాల ద్వారా మొత్తం 3,74,658 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టం 590.00 అడుగులు. నీటి నిల్వ సామర్థ్యం 312.5050 టీఎంసీలు కాగా ప్రస్తుతం 584.60 అడుగుల వద్ద ఉంది. ఇది 296.2810 టీఎంసీలకు సమానం. అదనంగా వచ్చే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 18 క్రస్ట్ గేట్ల ద్వారా 2,24,574 క్యూసెక్కులు, విద్యుదుత్పాదనతో 29,151 క్యూసెక్కులు మొత్తం 2,53, 725 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వకు 6,873 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 8,199 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నీటి విడుదల నేపథ్యంలో డ్యామ్ అందాలను చూసేందుకు పర్యాటకులు తరలి వస్తున్నారు.

సినీ వాయిస్ CINEMA

# 'స్పిరిట్'తో ప్రభాస్ సాహసం ?



ఇటీవలే 'కల్కి 2898ఎడి సినిమాతో రెండోసారి 1000 కోట్ల క్లబ్ లో చేరిన రెబల్ స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్ట్స్ లైన్ లో పెడుతున్నారు. డార్లింగ్ ఆల్రెడీ కమిటైన చిత్రాల్లో మోస్ట్ అవైటెడ్ "స్పిరిట్" కూడా ఉంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఈ క్రేజీ మూవీ తెరకెక్కనుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి నెలలు గడిచిపోయింది. అయితే ఈ సినిమాలో నటించే హీరోయిన్, విలన్ గురించి గత కొన్ని రోజులుగా నెట్టింట అనేక వార్తలు ప్రచారంలో ఉన్నాయి. 'టాలీవుడ్ హీరో గోపీచంద్ ప్రతినాయకుడిగా కనిపిస్తారని ఓ కొత్త పుకారు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గతంలో 'వర్షం'లో నటించిన వీరిద్దరూ రెండు దశాబ్దాల తర్వాత మళ్ళీ ఒకరినొకరు ఢీకొట్టబోతున్నారని అంటున్నారు. మరోవైపు ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తారని, హీరోగానే కాకుండా విలన్ గా నటించే సాహసం చేయబోతున్నారనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభాస్‌కు జోడీగా కరీనా కపూర్ ఖాన్‌ను తీసుకుంటారని అప్పట్లో ఓ వార్త వినిపించింది. ఇప్పుడు సౌత్ క్వీన్ త్రిష కృష్ణను కథానాయికగా ఎంపిక చేస్తారనే న్యూస్ వైరల్ అవుతోంది. గతంలో 'వర్షం' 'పౌర్ణమి' 'బుజ్జిగాడు' చిత్రాల్లో స్క్రీన్ షేర్ చేసుకున్న ఈ జంట.. దాదాపు 16 ఏళ్ళ తర్వాత మళ్ళీ కలిసి నటిస్తారని అంటున్నారు.


# మాళవిక గ్లామర్ బ్లాస్ట్

నార్త్ ఇండియన్ ముద్దుగుమ్మలు గ్లామర్ షో విషయంలో కాస్తా స్పీడ్ గా ఉంటారనే సంగతి అందరికి తెలిసిందే. అందుకే వారికి హీరోయిన్స్ గా ఆఫర్స్ ఎక్కువ వస్తుంటాయి. అందంతో పాటు నటనలో కూడా ఆకట్టుకునే బ్యూటీస్ స్టార్ హీరోయిన్స్ గా మారుతారు. సౌత్ లో స్టార్ హీరోయిన్స్ గా సక్సెస్ అయిన నార్త్ ఇండియన్ భామలని చూసుకుంటే కాజల్ అగర్వాల్, తమన్నా, రకుల్ ప్రీత్ సింగ్ లాంటి టాప్ లిస్ట్ ఎక్కువగానే ఉంది. అయితే ఈ జెనరేషన్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త హీరోయిన్స్ గ్లామర్ ప్రపంచంలోకి వస్తూ ఆడియెన్స్ ను ఎట్రాక్ట్ చేస్తున్నారు. దీంతో ఎవరు ఎక్కువ కాలం స్టార్ హీరోయిన్స్ గా కొనసాగలేకపోతున్నారు. కొంతమంది బ్యూటీస్ అందం, అభినయంతో ఆకట్టుకున్న సరైన సక్సెస్ లు సాధించలేక కెరియర్ లో వెనుకబడిపోతారు. బ్యాడ్ లక్ బ్యూటీస్ గా మిగిలిపోతారు. అలాంటివారిలో మాళవిక శర్మ కనిపిస్తుంది. నేల టిక్కెట్టు సినిమాతో హీరోయిన్ గా మాళవిక శర్మ కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత రామ్ కి జోడీగా రెడ్ మూవీలో నటించింది. ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. తమిళంలో కాఫీ విత్ కాదల్ సినిమాతో మాళవిక అక్కడ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంది. ఈ ఏడాది తెలుగులో భీమా, హరోం హర సినిమాలతో ఈ బ్యూటీ ప్రేక్షకుల ముందుకొచ్చింది.



# మరోసారి ఘాటైన లుక్కులో సీరియల్ నటి

కన్నడ నాట నుంచి వచ్చి తెలుగు తెరపై స్టార్ హీరోయిన్స్ గా రాణించిన వారిలో ఒకప్పుడు సౌందర్య స్టార్ హీరోయిన్ గా చక్రం తిప్పింది. ఈ జెనరేషన్ లో పూజా హెగ్డే, రష్మిక మందన స్టార్ హీరోయిన్స్ గా వారి హవా కొనసాగిస్తున్నారు. రష్మిక మందన అయితే పాన్ ఇండియా హీరోయిన్ గా దూసుకుపోతోంది. అలాగే శ్రీలీల కూడా ఇప్పుడు జెట్ స్పీడ్ తో అవకాశాలు అందుకుంటూ తన ఇమేజ్ ని బిల్డ్ చేసుకునే పనిలో ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది బ్యూటీస్ హీరోయిన్స్ గా టాలీవుడ్ లో రాణిస్తున్నారు. తెలుగు టెలివిజన్ పైన కూడా కన్నడ బ్యూటీస్ డామినేషన్ గట్టిగానే ఉంది. కన్నడ సినిమాలతో కెరియర్ స్టార్ట్ చేసిన అందాల భామ జ్యోతి రాయ్ కూడా ఇప్పుడు తెలుగు తెరపై తన ఛరిష్మా చూపించడానికి సిద్ధం అవుతోంది. గుప్పెడంత మనసు సీరియల్ తో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన జ్యోతిరాయ్ తరువాత సినిమాలపై ఫోకస్ చేసింది. తన మొదటి భర్తకి విడాకులు ఇచ్చిన తర్వాత టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ సుకు పూర్వజ్ ని జ్యోతిరాయ్ వివాహం చేసుకొని జ్యోతి పూర్వజ్ గా పేరు మార్చుకుంది. భర్త సహకారంతో ఇప్పుడు టాలీవుడ్ గ్లామర్ క్వీన్ గా ఈ బ్యూటీ సక్సెస్ అయ్యే పనిలో ఉంది. ఓ వైపు కన్నడ సినిమాలు చేస్తూనే తెలుగులో కూడా క్రేజియస్ట్ ప్రాజెక్ట్స్ లలో జ్యోతి పూర్వజ్ భాగం అయ్యింది. ఆమె ఒక లీడ్ రోల్ లో ఏ మాస్టర్ పీస్ అనే సూపర్ హీరో మూవీ తెరకెక్కింది. దీనిని ఆమె భర్త సుకు పూర్వజ్ తెరకెక్కిస్తున్నారు. మరో రెండు, మూడు సినిమాల వరకు జ్యోతి పూర్వజ్ కమిట్ అయ్యింది. వాటిలో లీడ్ క్యారెక్టర్స్ లలోనే ఆమె నటిస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఇన్ స్టాగ్రామ్ లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా హాట్ ఫోటోషూట్ లని షేర్ చేసుకుంటూ ఫాలోవర్స్ ని పెంచుకుంటోంది. లక్షల్లో ఆమె ఫాలోవర్స్ ఉన్నారు. తాజాగా రెడ్ కలర్ షర్టు పై బటన్స్ తీసేసి జ్యోతి పూర్వజ్ ఫోటోలకి ఫోజులిచ్చింది. ఇందులో ఆమె ఎర్రగులాబీలా మెరిసిపోతుందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. జ్యోతి హీరోయిన్ మెటీరియల్ అని అంటున్నారు. టాలీవుడ్ దర్శక నిర్మాతలు జ్యోతికి మంచి ఛాన్స్ లు ఇచ్చి ఎంకరేజ్ చేయాలని ఆమె అభిమానులు కోరుతున్నారు.



క్రీడా వాయిస్

## ఒలింపిక్స్‌లో
# కరోనా కలకలం



పారిస్ ఒలింపిక్స్‌లో కరోనా కలకలం రేపుతోంది. 40 మందికి పైగా అథ్లెట్లు కరోనా బారిన పడినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) మంగళవారం తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా కేసుల పెరుగుదల నమోదు కావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. కరోనా ఇప్పటికి వ్యాప్తి చెందుతూనే ఉందని, దేశాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని డబ్ల్యుహెచ్ఒ తెలిపింది. పారిస్ ఒలింపిక్ గేమ్స్‌లో పలువురు అథ్లెట్లు కరోనా బారినపడ్డారు. బ్రిటీష్ స్విమ్మర్ ఆడమ్ పీటీ 100 మీ. బెస్ట్‌స్ట్రోక్‌లో రజతం గెలిచిన ఒకరోఁఉ తర్వాత అనారోగ్యం పాలయ్యాడని, పరీక్షల్లో పాజిటివ్ తేలిందని వైద్యుల బృందం వెల్లడించింది. మహిళల 1500 మీ. ఫ్రీస్టైల్‌లో ఆస్ట్రేలియా పతకంపై ఆశలు పెట్టుకున్న అథ్లెట్ లాని పల్లిస్టర్ అనారోగ్యంతో నిష్క్రమించారు. కరోనా వ్యాధికి కారణమయ్యే సార్స్ కోవిడ్ పెరుగుతోందని డబ్ల్యుహెచ్ఒ డైరెక్టర్ వాన్ కెరో?వ్ తెలిపారు. చల్లని వాతావరణంలో వైరస్ పెరిగే అవకాశం అధికంగా ఉంటుందని అన్నారు. ఇటీవల నెలల్లో సీజన్‌తో సంబంధం లేకుండా చాలా దేశాలు కరోనా వైరస్‌ను ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం, కనీసం 40 మంది అథ్లెట్లు పాజిటివ్‌గా పరీక్షించారని అన్నారు.

## ఇండియాకు షాక్..
# వినేశ్ ఫొగట్‌పై అనర్హత వేటు



ఒలింపిక్స్ ఇండియాకు షాక్ తగిలింది. మహిళల రెజ్లింగ్ 50 కిలోల విభాగం నుంచి భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్‌పై అనర్హత వేటు పడింది. అధిక బరువు కారణంగా ఆమెను అనర్హురాలిగా ప్రకటించినట్లు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తెలిపిందని వార్తా సంస్థ ఎక్స్ వేదికగా వెల్లడించింది. పారిస్ ఒలింపిక్స్‌లోభారత రెజ్లర్ వినేశ్ ఫొగట్ మహిళల 50 కేజీల కేటగిరీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం జరిగిన సెమీస్‌లో వినేశ్ పొగట్ 5–0 తేడాతో క్యూబాకు చెందిన యుస్నీలీస్ గుజ్మాన్‌ను మట్టికరిపించి ఫైనల్ మ్యాచుకు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారత జట్టుకు మరో పతకం ఖాయం అయిందని అందరూ భావించారు. కానీ 50 కేజీల విభాగంలో పోటీ చేస్తున్న ఆమె 100 గ్రాములు అధిక భరువు ఉండటంతో అనర్హురాలిగా ప్రకటించినట్లు తెలుస్తుంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

**వినేశ్ ఫొగట్ అస్వస్థత :** పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ వినేశ్ ఫొగట్ అస్వస్థతకు గురైంది. డిహైడ్రేషన్ తో బాధపడుతున్న ఆమెను పారిస్ లోని ఆసుప్రతికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కేజీ బరువు తగ్గేందుకు తీవ్రమైన కసరత్తులు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రాత్రంతా వర్కౌట్ చేసిన ఆమె.. స్కిప్పింగ్, సైక్లింగ్, జాగింగ్‌తో వినేశ్ ఫొగట్ బిజీగా గడిపినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో డీ హైడ్రేషన్‌కు గురైన వినేశ్ ఫొగట్‌ను భారత అధికారులు సమీప ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

పారిస్ ఒలింపిక్స్‌లోభారత రెజ్లర్ వినేశ్ ఫొగట్ మహిళల 50 కేజీల కేటగిరీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. కానీ 50 కేజీల విభాగంలో పోటీ చేస్తున్న ఆమె 100 గ్రాములు అధిక భరువు ఉండటంతో అనర్హురాలిగా ప్రకటించారు. దీంతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ తీసుకున్న నిర్ణయంపై సవాల్ చేసేందుకు ఐవోఏ సిద్ధమైంది.

**దేశానికే చాలా బాధాకరం:** భారత రెజ్లర్ వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు పడింది. ఉండాల్సిన బరువు కన్నా 100 గ్రాములు అధిక బరువు ఉండడంతో ఆమెను అనర్హులిగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తెలిపింది. ఈ ఘటన దేశానికి చాలా బాధాకరం అని రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యుఎఫ్ఐ) ప్రెసిడెంట్ సంజరు సింగ్ అన్నారు. వినేశ్ అనర్హత వేటుపై ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'మాకు తక్కువ సమయం ఉంది. కానీ మేము చేయగలిగినదంతా చేస్తాము. ఆమె బరువు తగ్గించుకోవడానికి రాత్రంతా శిక్షణ తీసుకోవడం వలన కొంచెం డీహైడ్రేషన్‌కు గురైంది. ప్రస్తుతం ఆమె ఫిట్‌గా ఉంది. విశ్రాంతి తీసుకుంటోంది. అధిక బరువు సమస్య కారణంగా మహిళల రెజ్లింగ్‌లో మా తొలి బంగారు పతకాన్ని కోల్పోవడం దేశానికి చాలా బాధాకరం. మా అథ్లెట్లు చాలా బాగా సిద్ధమయ్యారు. వారంతా చాలా బాగా ఆడతారు. ఈ ఒలింపిక్స్‌లో బహుశా 2–3 పతకాలు ఆశిస్తున్నాం.' అని ఆయన అన్నారు. ఇలాంటి సమయంలో వినేశ్ ఫోగట్‌పై ఎలాంటి కామెంట్స్ చేయకండి అని భారత బృందం అభ్యర్థిస్తోంది. మహిళల రెజ్లింగ్ విభాగంలో బంగారు పతకం వస్తుందని ఆశించిన తరుణంలో వినేశ్ ఫోగట్‌పై అనర్హతవేటు పడడం భారత్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ఫైనల్ మ్యాచ్‌లో అమెరికాకు చెందిన సారా ఆన్ హిల్డెబ్రాండ్‌తో వినేశ్ తలపడాల్సి ఉంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...



# జాతీయ బీచ్ కబడ్డీ పోటీలకు భువన, సూర్యకళ ఎంపిక

**విజయనగరం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్** ఈనెల 2 నుండి 4 వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి బీచ్ కబడ్డీ పోటీలలో విజయనగరానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. వీరు ఈనెల 9 నుండి 12 వరకు బీహార్ రాష్ట్రంలోని బుద్ధగయలో జరగబోయే జాతీయ బీచ్ కబడ్డి పోటీలకు ఎంపికయ్యారు ఎం .భువన ఆంధ్ర జట్టు కెప్టెన్ గా ,వి .సూర్యకళ జట్టు సభ్యులుగా ఎంపికయ్యారు. వీరు ఎంపిక పట్ల కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ.రంగారావు దొర కె.వి.ప్రభావతి ,ఆర్గనైజింగ్ కార్యదర్శి నడిపిన లక్ష్మణ్ రావు ట్రెజరర్ ఈశ్వరరావు, కబడ్డి సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com